# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 9, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## ఓటు వినియోగంపై యువత అవగాహన కలిగి ఉండాలి



16లో.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



# తిరుపతిని తలపించేలా..

- వెంకటేశ్వర స్వామివార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన
- తిరుమల పండితులు మోహనరంగ బృందంచే పూజలు
- సర్వాంగ సుందరంగా దర్శనమిచ్చిన స్వామివార్లు
- మంత్రి సత్యవతిరాథోడ్‌తో సహా వందలాధి భక్తుల దర్శనం
- నాల్గవ రోజు విశిష్ట పూజలతో ముగిసిన ప్రతిష్ఠాపన ఘట్టం
- స్వామివార్ల కార్యాన్ని సఫలీకృతం చేసిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు





**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త:** భూపాలపల్లి మంజూర్‌నగర్‌లో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవ చివరి ఘట్టం ముగిసింది.ఈ నెల 5వ తేదీన ప్రారంభమైన పూజా కార్యక్రమాలు స్వామివార్ల ప్రతిష్ఠాపన శుక్రవారంతో ముగిశాయి. తిరుపతిని తలపించేలా దేవాలయ ప్రాంగణంతో పాటు స్వామివార్లు కనులవిందుగా దర్శనమిచ్చారు. స్వయంగా తిరుమల తిరుపతి పండితులు మోహనరంగ బృందంచే ఉదయం నుంచి విశిష్ట పూజలు నిర్వహించి స్వామివార్లను ప్రతిష్టించారు. పండితుల బృందం వేద మంత్రోచ్ఛరణల మధ్య నమో వెంకటేషా.. గోవిందా గోవిందా నామ స్మరణలతో భూపాలపల్లి పట్టణమంతా మారుమ్రోగింది.

## మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం

మహబూబాబాద్, ప్రభాతవార్త : మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్ధిని విద్యార్థులు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడాన్ని అలవాటుగా పెట్టుకోవాలన్నారు.



16వ పేజీలో...

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి



16లో..

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.




# తిరుపతిని తలపించేలా..







(మొదటి పేజీ తరువాయి..)

**– మంత్రితో సహా వందలాధి మంది భక్తుల దర్శనం..**

మంజూర్‌నగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువుధీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌తో సహా వందలాధి మంది భక్తులు హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. మంత్రితో పాటు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాలు హాజరై స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. స్వయాన తిరుమల తిరుపతి దేవస్థానంలోని స్వామివార్లను చూసినట్లుగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయానికి చేరుకున్న మంత్రితో పాటు జెడ్పీ చైర్మన్, కలెక్టర్‌లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు సాదారంగా ఆహ్వానించి దగ్గరుండి స్వామివార్ల దర్శనాన్ని కలిగింపజేశారు.

**– దైవకార్యంలో సఫలీకృతులైన ఎమ్మెల్యే దంపతులు..**

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని.. లోక కళ్యాణార్థం తీసుకున్న అత్యంత మహా దైవకార్యాన్ని సఫలీకృతం చేయడంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు కీలక భూమిక పోషించారు. జిల్లా కేంద్రంలో ప్రజలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే తిరుపతిలో దర్శనమిచ్చే స్వామివార్ల వలే ఇక్కడ దేవాలయాన్ని ఏర్పాటు చేసి స్వామివార్లను ప్రతిష్టింపజేయడం పట్ల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఆలయ పునాధి నుంచి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి దంపతులతో పాటు వారి కుమారుడు జీఎంఆర్ఎం ట్రస్టు చైర్మన్ గండ్ర గౌతమ్‌రెడ్డి దగ్గరుండి నిర్మాణ బాధ్యతల్ని తీసుకొని స్వామికార్యాన్ని విజయవంతం చేశారు.

# ఆధ్యాత్మికం వైపు అడుగు వేయాలి..

## మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మికం వైపు అడుగులు వేయాలని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సహకారంతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర ఆహ్వానం మేరకు వారితో కలిసి పుట్ట మధు హజరై దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్మాత్మిక చింతన పెంపొందుతుందని, స్వామివారి ఆశీస్సులతో మంథని, భూపాలపల్లి ప్రాంత ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని ఈసందర్భంగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర ప్రజాసేవతో పాటు దైవ కార్యక్రమాలకు సహకారం అందించడం హర్షణీయమని కొనియాడారు. అనంతరం పుట్ట మధూకర్‌ను ఆలయ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కాటారం, పలిమెల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట జనార్ధన్, జవ్వాజి తిరుపతి, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయం

**-మణుగూరు మండలంలో రోడ్ల అభివృద్ధి పనులు**

**పరిశీలించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08ః**

పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో సుమారు రూ.9 కోట్ల అంచనా వ్యయంతో జరుగుతున్న రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ సైదుల్‌రెడ్డి, ఏఈ రెన్‌హార్డు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కీసర శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, నవీన్‌బాబు, నూకారపు రమేష్, శ్రీను, రాహుల్, సురేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

**–నేడు మంత్రి పువ్వాడ అజయ్ పర్యటన..**

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, భూర్గంపాడు మండలాల్లో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించి మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు, భూర్గంపాడు మండలాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి తొలుత భూర్గంపాడు మండలంలోమధ్యాహ్నం 12.45 గంటలకు కేజీబీవీ స్కూల్ బిల్డింగ్ ప్రారంభించనున్నారని, అక్కడే మధ్యాహ్నం 1 గంటకు పీహెచ్‌సీ బిల్డింగ్‌కు శంకుస్థాపన, 1.30 గంటలకు జడ్పీటీసీ ఇంట్లో లంచ్ చేయన్నుట్లు తెలిపారు. అక్కడ నుంచి వచ్చి మధ్యాహ్నం 2.30 గంటలకు మణుగూరు రథంగుట్ట వద్ద అర్బన్ పార్కు ప్రారంభించనున్నారు. మణుగూరు మున్సిపాలిటీలో 2.45 గంటలకు పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మణుగూరు నూతన బస్టాండ్‌కు 3.గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 3.30 గంటలకు కిన్నెర కల్యాణ మండపంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ రేగా తెలిపారు.

# కొత్తగూడెం పోటీలో పానిశెట్టి

**- ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర**

**- కబ్జాకు గురైన భూమిని విముక్తి చేసి 300 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపకం**

**- దేవాలయ భూముల రక్షణ కోసం న్యాయ పోరాటం**

**- అధికార పార్టీ నాయకుల అక్రమాలపై పోరాటం**

**- బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పానిశెట్టి దరఖాస్తు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

“ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో నడుం బిగించి ముందుకు కదిలారు... అతడే ఒక సైనికుడిలా అహర్నిశలు కష్టపడే తత్వం... నిరుపేదలు, నిరాశ్రయులకు నేనున్నా అనే భరోసా ఇచ్చి... అసలు ఎలాంటి అధికారం లేకపోయినా సరే 300 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచి పెట్టారు... దాని కోసం కోర్టులు, పోలీస్ కేసులను సైతం లెక్క చేయలేదు... తాను చేస్తున్న మంచి పనిని చూసిన వారు ఓర్వలేక అతనిపై కేసులు పెట్టి ఆంక్షలు విధించినా కానీ వాటిని లెక్క చేయలేదు... తాను అనుకున్న పనిని ఎలాగైనా పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగే తత్వం ఉన్న వారు... అలాంటి తనకు ఈ సారి అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజలకు మరింత మేలు చేస్తారనే ఒక నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది...’ ’ అతనే మన పొనిశెట్టి వెంకటేశ్వర్లు... కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ తరపున జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పోటీ పడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని అధినాయకత్వాన్ని కోరుకున్నారు... ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక పాత్ర 2010వ సంవత్సరంలో విద్యార్థి విబాగం జిల్లా అద్యక్షుడిగా భద్రాచలం నుంచి హైదరాబాద్ అమరవీరుల స్థూపం ఘన్‌పార్క్ వరకు పాదయాత్ర చేశారు. 2011వ సంవత్సరం పాల్వంచలో ఏడు ఎకరాల భూమి కబ్జా నుంచి విముక్తి చేసి 300 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపకం చేశారు. 2009లో యువత మేలుకో తెలంగాణ ఏలుకో అని పాల్వంచ అన్ని వార్డుల్లో పాదయాత్ర చేశారు. అసలు తనకు ఎలాంటి పదవులు లేకపోయినా జనం కోసం ఇంతలా ఆలోచించే వ్యక్తి జనం కోసం పరితపించే నాయకుడి వెన్నంటే మేమంతా అంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాల్వంచ నుంచి ద్వారకా తిరుమల పాదయాత్ర కూడా చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం, అనేక అక్రమ కేసులు, వందల ఎకరాల ప్రభుత్వ భూముల మీద పెద్ద ఎత్తున పోరాటం లోకాయుక్తలో ఫిర్యాదు, దేవాలయ బూముల రక్షణ కోసం న్యాయ పోరాటం, మైనింగ్ మాఫియాపై పోరాటం, అధికార పార్టీ నాయకుల అక్రమాలపై పోరాటం చేస్తూ జనం కోసం అలుపెరుగని వీరుడిగా, యుద్ధ భూమిలో ఓ సైనికుడిలా పోరాటం చేస్తున్నారు.



**– బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పొనిశెట్టి దరఖాస్తు....**

బీజేపీ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం ధరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇచ్చిన అవకాశం వినియోగించుకొని హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ తరపున కొత్తగూడెం నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని కోరుతూ తన ధరఖాస్తును, బయోడేటాను అందించారు. బీజేపీని ఎంతమంది వదిలి పోయినా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, తనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని, ఈ సారి అవకాశం కల్పించాలని ఆయన అధినాయకత్వాన్ని విన్నవించుకున్నారు. ఇటీవల కొత్తగూడెం వచ్చిన బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కూడా పొనిశెట్టి గురించి ప్రస్తావించడం కొసమెరుపు. ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న నాయకుడు, పోలీస్ కేసులు ఎన్ని ఉన్నా లెక్క చేయకుండా ప్రజలకు మేలు చేయడానికి ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న నేతగా పొనిశెట్టి గురించి అభివర్ణించారు.

## ఉపాధ్యాయ బదిలీలు విడివిడిగా చేపట్టాలి

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో యాజమాన్యాల వారీగా ఉపాధ్యాయులను మైదాన, ఏజెన్సీ ప్రాంతాల్లో విడివిడిగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని ఎటిఎ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి 1986) ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో ట్రైబల్ భాష, సంస్కృతిని పరిరక్షించేందుకు ఆ ప్రాంతంలో భాషా ప్రావిణ్యం కలిగిన ట్రైబల్ అభ్యర్థులకే ఉద్యోగావకాశం కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచాలని పేర్కొన్నారని తెలిపారు. ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్ ఏరియాలో షెడ్యుల్ ట్రైబ్స్‌కు మాత్రమే ఉద్యోగావకాశాలు, పదోన్నతులు కల్పించాలని, బదిలీలు కూడా ఏజెన్సీ, మైదాన ప్రాంతాలుగా విభజించి అమలు చేయాలని, మైదాన ప్రాంతాల్లోని ఎస్టీ ఉపాధ్యాయులకు నూతన జిల్లాలో నూతన మెరిట్ కమ్ రోస్టర్‌తో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేసారు. ఇట్టి విషయంలో ప్రభుత్వం న్యాయపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 13.33 లక్షల చేప పిల్లల పంపిణి

కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ మత స్యశాఖ ద్వారా కేసముద్రం మండలంలోని 36 చెరువులు, కుంటలల్లో పోసేందుకు 13.33 లక్షల చేప పిల్లలను పంపిణి చేసినట్లు జిల్లా మత స్యశాఖ అధికారిణి నాగమణి తెలిపారు. కేసముద్రం మార్కెట్ ఆవరణలో శుక్రవారం చేప పిల్లలను మండలంలోని మత్స్యకారులకు అందజేసారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమం కొరకు సిఎం కేసిఆర్ అన్ని రకాలుగా సహకరిస్తున్నారన్నారు. చేపపిల్లలను ఉచితంగా అందజేసి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కలిగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, దుండి మదుకర్, జలక వీరయ్య, రమణచంద్రమూర్తి, అన్ని గ్రామాల సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు ఇంటి స్థలాలు కెటాయించాలి

**తహశీల్దార్‌కు విలేకరుల వినతి పత్రం**



మంగపేట సెప్టెంబర్08, ప్రభాతవార్త

మంగపేట మండలంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కెటాయించాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్ వీరస్వామికి మండల వర్కింగ్ జర్నలిస్ట్‌ల అధ్యక్షులు వేమా సురేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ వీరయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు.

మంగపేట మండలంలో గత 30సంవత్సరాలకు పైగా విలేకరులు పని చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో బాగంగా విలేకరులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కెటాయించాలని విలేకరులు తహశీల్దార్ వీరస్వామిని కోరారు. గత 15సంవత్సరాలకుపైగా ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్నామని అయినా అనేక మంది అధికారులు వచ్చి వెళ్ళుతున్నారు కానీ విలేకరుల ఇంటి స్థలాల గురించి పట్టించు కోవడం లేదని అనేక సంవత్సరాలుగా మంగపేట మండలంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యామని అధికారులు ఛోధ్యం చూస్తున్నారేకానీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని అదే న్యాయంగా విలేకరులు ఇంటి స్థలాలు అడుగుతుంటే కాలయాపన చేస్తున్నారని విలేకరులు తహశీల్దార్‌కు విన్నవించు కున్నారు. ఈకార యక్రమంలో గౌరవ సలహాదారులు ఎర్రం స్వామి, ధర్మపురి శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, కటుకూరి సాంబశివరావు, మంగపేట మండలంలోని విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్08, ప్రభాతవార్త



11వ వేజ్‌బోర్డుకు సంబందించిన 23 నెలల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాద్యక్షులు పసునూటి రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల 11వ వేజ్‌బోర్డు అమలు కోసం ఐఎన్‌టియుసి రాజీలేని పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, దీంతో కోలిండియా యాజమాన్యం వేజ్‌బోర్డును అమలు చేసిందని అన్నారు. వేజ్‌బోర్డుకు సంబందించిన 23 మాసాల ఏరియర్స్‌ను కోలిండియా యాజమాన్యం సింగరేణి యాజమాన్యంను ఆదేశాలు జారీ చేయగా నేటి వరకు చెల్లించటంలో జాప్యం చేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థ లాభాలను ప్రకటించి 700 కోట్లను కార్మికులకు వాటా పంచాలని నిర్ణయం తీసుకోగా, నేటి వరకు చెల్లించలేదని అన్నారు. సింగరేణితో పాటు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని లాభాల వాటాను పంచాలని ప్రయత్నాలు చేస్తుందని, సీఎం కేసిఆర్ ఎన్నికల స్టంట్‌గా వాడుకునే ప్రయత్నం చేసుకుంటుందని ఆరోపించారు. సింగరేణి సంస్థకు సంబందించిన సిఎస్‌ఆర్‌ఎఫ్, డిఎంఎఫ్ నిధులను ప్రభావిత గ్రామాలకు కేటాయించకుండా ఇతర ప్రాంతాలకు కేటాయించటం జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతిరెడ్డి, సదయ్య, వేణుగోపాల్, బొడ్డు అశోక్, బేతెల్లి మదుకర్‌రెడ్డి, హుస్సేన్, రాములు, శంకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకల్లో గొడవలు



నడికూడ,ప్రభాతవార్త:

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అధికార పార్టీ వారికి ఇతర పార్టీకి చెందిన వారికి జరిగిన గొడవ గ్రామానికి పోలీసులు వచ్చే పరిస్థితికి దారి తీసింది. తెలుస్తున్న సమాచారం ప్రకారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో గ్రామపంచాయతీ సిబ్బంది ఫోటోలు ఎందుకున్నాయని మొదలైన గొడవ ప్రభుత్వ పథకాల అమలులో గ్రామంలో అవకతవకలు జరుగుతున్నాయని, అధికార పార్టీ వారకే ప్రభుత్వ పథకాలు చెందుతున్నాయని కొందరు ప్రశ్నించగా గొడవ పెద్దదయింది. పోలీసులు రావడంతో కొంత మంది యువకులు నిరసన తెలుపగా వారిని పోలీసు వాహనంలో ఎక్కించగా గ్రామస్తులు, మహిళలు పోలీసు వాహనాన్ని అడ్డుకున్నట్టుగా సమాచారం.

## విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి



మరిపెడ, సెప్టెంబర్08, ప్రభాతవార్త

విద్యాదాఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని నీలికుర్తి శివారులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అనపర్తి వీరన్న తన గేదెలను గడ్డిమేపడానికి గ్రామశివారుకు తీసుకెళ్లగా అక్కడ గడ్డి మేస్తున్న క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. గత ఐదు నెలల క్రితం రూ.లక్ష వెచ్చించి పాడిగేదెను కొనుగోలు చేసినట్లు బాదితుడు తెలిపారు. రోజుకు పది లీటర్లు పాలిచ్చే గేదె మృతిచెందడంతో కుటుంబ పోషణ బారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఈ సందర్భంగా బాధితుడు వేడుకున్నాడు.

## డిసిసి అధ్యక్షుడికి సన్మానం

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిని మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీలోని ఒక వర్గం నాయకులు ఘనంగా సన్మానించారు. యువజనకాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తొలిసారిగా శుక్రవారం డిసిసి అధ్యక్షుడు సందర్శించగా ఆయనను స్వాగతించిన నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, బ్లాక్‌కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, వీరస్వామి, నరేష్‌రెడ్డి, శివకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్ట బీ టీమే బహుజన ఐక్య సమితి..

**-దళిత, బహుజనులపై ప్రేముంటే బిఆర్ఎస్‌కు రాజీనామా చేయాలి -దొరల పార్టీలో పని చేస్తూ బహుజన వాదమా..? -బహుజన వాదం పేరుతో తప్పుడు ప్రచారం.. -కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండ్రు రమేష్**



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు బి టీమే బహుజన ఐక్య సమితి అని, ఆయన ప్రధాన అనుచరుడే రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న భూపెల్లి రాజు దొరల పార్టీలో పని చేస్తూ దొరకు బానిసలుగా పని చేస్తూ బహుజన వాదం పసేరుతో దళిత, గిరిజన, బీసీ, ఎస్టీ, మైనార్టీలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. శుక్రవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పుట్ట బీ టీమ్ చెలామణి అవుతున్న బిఆర్ఎస్ నాయకులు వివిధ పార్టీలో నాయకులకు బహుజనవాదం ముసుగులో కరపత్రాలు ఇచ్చి వారితో ఫోటోలు దిగి వాళ్ల సొంత కరపత్రం లాంటి ఒక పిడిఎఫన పేపర్లో ప్రచురించి ఇష్టం వచ్చినట్లు మేము అనని మాటలు అన్నట్లు తప్పుడు వార్తలు రాస్తూ తప్పుడు ప్రచారం చేయడం దళిత సమాజాన్ని అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. బహుజన వాదం, అంబేద్కర్ వాదం అనే ముసుగులో అబద్దాలు ప్రచారాలు చేసుకుంటూ దళితుల ఓట్లతో మళ్లీ లబ్ది పొందాలని చూస్తున్న డూప్లికేట్ బహుజన వాదులను ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీకు నిజంగా దళిత జాతికి బహుజన వాదంపై చిత్తశుద్ధి ఉంటే దళిత వ్యతిరేఖి అయిన మీనాయకుడు పుట్ట మధుకు బీ టీమ్‌గా ఉంటు బహుజన వాదాన్ని వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ్డాక 2014లో ఎంతో ప్రశాంతంగా ఉండే మంథని ప్రాంతంలో దళితుల మీద అనేక దాడులు, దళిత కుటుంబాల పైన దళితుల గుడాలపైన దాడులు దళితుల భూములు లాక్కోవడం మంథని నియోజకవర్గంలో టిఆర్ఎసన చోటామోటా నాయకులు దళితులను కొట్టి చంపితే దోషులను కాపాడింది ఎవరో ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. అప్పుడు గుర్తుకు రాలేదా బహుజనవాదం అని ప్రశ్నించారు. మంథని ప్రాంతంలో దళితుల మీద గడిచిన 76ఏండ్లలో ఏనాడు జరగని హింస అణిచివేత 2014తర్వాతనే జరిగినట్లు క్రైమ్ రిపోర్ట్స్ లో చూస్తే తెలుస్తుందని పేర్కొన్నారు. కొంతమంది దళిత సోదరులు దొరల పార్టీలో పనిచేస్తూ బహుజన ఐక్య సమితి అని పెట్టుకొని తిరుగుతూ ఉన్నారని అలాంటి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మంథని ప్రాంతంలో మల్హర్ మండలంలోని రుద్రరాంలో దళితగూడెం పై దాడి చేసి గాయపరిచినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. జాడి కవిరాజు, మల్లారం గ్రామంలో రేవేళ్లి రాజబాబును, మంథని మధూకర్‌ను కొట్టి చంపినప్పుడు మీరు ఎక్కడా ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత వ్యతిరేఖి అయినా మీనాయకుని కోసం ఒక దొరల పార్టీలో పని చేసుకుంటూ బహు జన వాదం అనే ముసుగు వేసుకొని దళిత బహుజనులను నమ్మిం చలేరని అన్నారు. నిజంగా దళిత బహుజనులకు సేవ చేయాలని ఉంటే ముందు దళిత వ్యతిరేఖి దొర సార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బయటకు రావాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

# కాటారం వార్త

## బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దుండ్ర ఓదేలు కుమారుడు అనిల్ మరణించగా శుక్రవారం దశదిన కార్యక్రమానికి బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై అనిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కొడారి మల్లయ్య భార్య సమ్మక్క రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స జరుగగ వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో వారివెంట బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఓదేలు, చిన్న ఓదేలు, రాజీరు, విక్రమ్, రవి, బాపు, రాజేష్, రాము, మల్లేష్ యాదవ్, రాజయ్య, ఆశయ్య తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**-పోలారం సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి**



**మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని పోలారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శుక్రవారం చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఆయా ప్రాంతంలో పంచాయతీ సిబ్బందిచే బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈసందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అనారోగ్యాల భారిన పడకుండా ఉండేందుకు గాను గ్రామంలో శానిటేషన్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో ఎలాంటి నీరు నిల్వకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న శాంతకుమార్ దంపతులు



**మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతిల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో శుక్రవారం మహాముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆధ్మాత్మికత వైపు పయనించేలా గండ్ర దంపతులు పూనుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ స్వామి వారి ఆశీష్షులు ఉండాలని వేడుకున్నట్లు వారు ప్రకటించారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



**మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని కొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ ఒకటవ సెంటర్‌లో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో పోషణ్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తల్లులకు కిశోర బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని సూచించారు. అనంతరం పోషణ్ ప్రతిజ్ఞ చేయించారు. హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళ్యాణి, సరిత, స్వర్ణలత, ఆయాలు, ఆశవర్కర్‌లు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ అనుకూలంగా రిజర్వేషన్‌లు కేటాయించాలి

**గణపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ఏబిసిడీ వర్గీకరణకు అనుకూలంగా రిజర్వేషన్‌లు కేటాయించాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి వినతిని ఎస్సీ ఎఈస్ట అట్రాసిటీ వైస్ ఛైర్మన్ దూడపాక శంకర్ అందజేసినట్లు తెలిపారు. మంద కృష్ణ మాదిగతో సమావేశమై ఎస్సీలకు 18శాతం ఎస్టీలకు, 12శాతం రిజర్వేషన్‌లపై చర్చించినట్లు తెలిపారు. ఈమేరకు రిజేర్వషన్‌లు కేటాయించాలని వారిని కోరినట్లు తెలిపారు.



## గణపురంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-శ్రీపట్టాభి రామస్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉట్లపండగ**



**గణపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

గణపురం మండలంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను శ్రీ పట్టాభి సీతారామ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రామాలయం కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్, శంకర్, బటికే స్వామి, బుర్ర రాజగోపాల్, మాదాసు మొగిలి, అర్జున్ శ్రీకృష్ణ వేషాధరణ దిండు సాయి, తాళ్లపల్లి రాకేష్, గడ్డమీది బాసు, పోడిశెట్టి ప్రణయ్, వంకుడోత్ గణేష్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత

**గణపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన పల్లవేనా మల్లయ్య ముదిరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంభయ్య పరామర్శించి 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి, పబ్బ రవీందర్ గౌడ్, ముదిరాజ్ మహాసభ గ్రామకమిటీ అధ్యక్షుడు మాల రమేష్, మాల రవి ముదిరాజ్, యూత్ నాయకులు మూడేడ్ల నవీన్, నిరటి పెద్ద రమేష్, మాలవేణి చిన్న ప్రశాంత్, పిట్టల శివ, పిట్టల గణేష్‌లు పాల్గొన్నారు.



# విద్యార్థులపై దాడికి కారకులైన వీసీ, రిజిస్ట్రార్‌ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

**-కేయూ జాక్ వేసే పదిప్రశ్నలకు వీసీ సమాధానం చెప్పాలి - కేయూ విద్యార్థి జేఏసీ డిమాండ్**



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
విద్యార్థులపై దాడికి కారకులైన వీసీ, రిజిస్ట్రార్‌ని తక్షణమే బర్తరఫ్ చేయాలని కేయూ విద్యార్థి జేఏసీ డిమాండ్ చేసింది. కేయూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్‌డీఎల్‌సీ ప్రాంగణంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేయూ జాక్ చైర్మన్ తిరుపతి యాదవ్ మాట్లాడుతూ కేయూ జాక్ నుంచి పది ప్రశ్నలకు వీసీ సమాధానం చెప్పాలన్నారు. కేవలం ఫెలోషిప్, నెట్,సెట్ అర్హత ఉన్న ఫుల్‌టైం రీసెర్చ్ స్కాలర్లకు రావాల్సిన అడ్మిషన్లకు ఇంటర్వ్యూలు పెట్టి ఆ తరువాత డబ్బులు చేతులు మారాక యుజీసీ నిబంధనలకు విరుద్ధంగా డీన్స్‌లతో రూల్స్ మార్పించి వాటిపై బలవంతంగా సంతకాలు చేయించి పార్ట్‌టైం పీహెచ్‌డీలు ఇచ్చింది నిజం కాదా అన్నారు. అడ్మిషన్లు అక్రమం అని మళ్లీ అడ్మిషన్లు జరపవద్దని హైకోర్టు స్టే ఇచ్చినా కూడా కోర్టు దిక్కరణకు పాల్పడి అడ్మిషన్లు జరపడం నిజంకాదా..? రిజిస్ట్రార్ వెంకట్‌రామ్‌రెడ్డిని కోర్టు ధిక్కరణ నేరం కింద హైకోర్టుకు రమ్మంది నిజం కాదా..? పరీక్షా పత్రం యూనివర్శిటీలో బోర్డ్ ఆప్ స్టడీస్‌లతో సంబంధం లేకుండా తయారు చేయించి ప్రతీ విభాగంలో పదుల సంఖ్యలో ప్రశ్నలు తప్పుగా ముద్రించింది నిజంకాదా..? అటువంటి పరీక్షల ఫలితాలు విద్యార్థులకు అంటగట్టి సీట్లు రాకుండా చేయడం నిజం కాదా..? ప్రశ్నపత్రంలో దొర్లిన తప్పుల గురించి విద్యార్థి నాయకులు మాట్లాడితే కేసులు పెట్టించింది నిజం కాదా..? వారికి సీట్లు రావద్దని ఇంట్వూర్యు కమిటీలు నీకు అనుగుణంగా వేసుకుని పీహెచ్‌డీ నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్వ్యూలు జరిపింది నిజం కాదా..? కేయూ భూముల కబ్జాదారులపై ల్యాండ్ కమిటీ రిపోర్టు సబ్‌మీట్ చేసినా కూడా భూకబ్జాదారులతో (పెండ్లి అశోక్‌బాబు) కుమ్మక్కై ల్యాండ్ కమిటీ రిపోర్టును పాలకమండలి ఆమోదానికి పెట్టకుండా పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాలకమండలి సభ్యులకు ఫోన్ చేయించి వారిని మచ్చిక చేసుకుని ల్యాండ్ కమిటీ రిపోర్టును మార్చే ప్రయత్నం చేస్తుండడం నిజం కాదా..? 19-07-2010లో ప్రొఫెసర్ అయి 23-7-2019(వీసీగా దరఖాస్తు చేసుకోవడానికి చివరితేది) నాటికి పది సంవత్సరాలు నిండకుండానే వీసీ కొరకు దరఖాస్తు చేసుకుని పల్లా రాజేశ్వరరెడ్డి రూం మెంట్ అని అక్రమంగా వీసీగా మా ప్రాణాలు తీస్తుంది నిజం కాదా..? హైకోర్టులో కేసు ఉన్న మాట నిజంకాదా..? కేసు జడ్జిమెంట్ వచ్చేంత వరకు వీసీగా తప్పుకునే దమ్ముందా..? అదిలేక జడ్జిమెంట్ వచ్చే లోపల ఈ అవినీతికి పాల్పడడం నిజం కాదా..? యూనివర్శిటీ చట్టం సెక్షన్ 15.1 నిబంధనలకు తూట్లు పొడిచి ఒక రిటైర్డు ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించి ఆయన్నే కీలక ఇతర పదవుల్లో పెట్టి నీ అవనీఇకి ఆయనతో సంతకాలు చేస్తుంది నిజం కాదా..? 16మంది రిటైర్డ ప్రొఫెసర్లను యూజీసీ నిబంధనలకు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా అనుబంధ అధ్యాపకులుగా నియమించి కోటి రూపాయల అవినీతికి పాల్పడింది నిజం కాదా..? నేరచరిత్ర ఉన్న వాళ్లను, వేరే యూనివర్శిటీలో రిజిస్ట్రార్‌గా ఉన్న వాళ్లను నియమించింది నిజం కాదా..? మహిళా పీజీ కళాశాలలో విద్యార్థుల దగ్గర నుంచి డబ్బులు తీసుకుని చాలన్లు కడతామని లక్షల కుంభకోణం చేసిన అన్వేషిని అప్పటికీ కేయూ రిజిస్ట్రార్ త్రీ మెన్ కమిటీ వేసి ఉద్యోగం నుంచి తొలగిస్తే పల్లా రాజేశ్వర రెడ్డి దగ్గర డబ్బులు చేతులు మార్చి మళ్లీ ఆ ఉద్యోగిని పరీక్షల విభాగంలో నియమించి అవినీతికి పాల్పడింది నిజం కాదా..? కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల నుంచి సీనియర్ ప్రాతిపదికన కాకుండా డబ్బులు చేతి మారాక ప్రొ.సదానందంను అక్కడినుంచి కేయూకు బదిలీ చేసుకుని ఆయనను అవినీతిలో భాగస్వామ్యం చేయడం నిజం కాదా..? పీహెచ్‌డీ ఇంటర్వ్యూ కమిటీల్లో ఆయన్ను పెట్టి విద్యార్థి నాయకులకు సీట్లు రాకుండా మార్కులు వేయించింది నిజం కాదా.. అని ప్రశ్నించారు. కోర్టు జడ్జిమెంట్‌లను అమలు చేయకుండా ధిక్కరించినందుకు వీసీ, రిజిస్ట్రార్‌పై కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ అయ్యిందనేది నిజం కాదా..? పల్లా, సీపీతో కలిసి ఆ ఎఫ్ఐఆర్‌ను తీసేసే ప్రయత్నం చేయడం నిజం కాదా..? ఒక ఎఫ్ఐఆర్ కేసు ఉన్న వ్యక్తితో సీపీ పక్కన కూర్చోపెట్టుకుని ప్రెస్ మీట్ పెట్టి అబద్దాలు చెప్పడం నిజం కాదా అని ప్రశ్నించారు. పై అవినీతిని ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను టార్గెట్ చేసి పోలీసులతో అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతూ ఉద్యమాలను నీరుగార్చేందుకు విద్యార్థులకు ఆకస్మిక సెలవులు ఇస్తు విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తుండడం నిజం కాదా అన్నారు. సీపీ రంగనాథ్‌ని వీసీ తప్పుదోవ పట్టించడం, వీసీ మాటలు విని విద్యార్థులను శత్రువులుగా చూడడం మంచిది కాదని, విద్యార్థులు యూనివర్శిటీలో ఏ తప్పు చేసినా లా ఉంది న్యాయ వ్యవస్థ ఉంది కానీ భౌతికంగా దాడులు చేయడం బాధాకరం అన్నారు. విద్యార్థులను రౌడీలుగా చూడకుండా వారి సమస్య ఏంటో పరిశీలించాలన్నారు. ఎంజీఎంలో విద్యార్థులే కట్లు కట్టుకున్నారని అనడం బాధాకరం అని, సీసీ పుటేజీలో బహిర్గతం చేయాలన్నారు. కేయూ సీఐ,ఎస్ఐలను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ జాక్ నేతలు టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్, డా.మంద వీరస్వామి, కన్నం సునీల్, బి.నరసింహారావు, నిమ్మల రాజేష్, సోల్తి కిరణ్‌గౌడన, ఎండి.పాషా, బొట్ల మనహార్, రాకేష్,రంజిత్, భాషబోయిన వేణురాజ్, పరుశరాం, విక్రమ్, రంజిత్,రమేష్, నరేష్, మధు దాడికి గురైన విద్యార్థులు మాచర్ల రాంబాబు, అరెగంటినాగరాజు, అంకిల్ల శంకర్, మట్టెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీ దౌర్జన్యం, వీసీ అవినీతిపై గవర్నర్‌కు ఫిర్యాదు



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
కేయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి కొట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్‌ను విద్యార్థి నాయకులు కలిసి వీసీపై, పోలీస్‌కమిషనర్‌పై ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు మాచర్ల రాంబాబు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ఆల్ యూనివర్శిటీ ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజు మాట్లాడుతూ కస్టడిలో ఉన్న విద్యార్థులపై పోలీసులు కొట్టడం దారుణమని, ఎంజీఎం నుంచి కోర్టుకు తీసుకరావడానికి ఐదుగంటల సమయంలో పోలీసులు తీసుకున్నారని, డాక్టర్లను బెదిరించి పోలీసులకు అనుగుణంగా రిపోర్టు రాయించే ప్రయత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకే వీసీ అక్రమంగా కేసులు పెట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు , కోర్టు జడ్జిమెంట్‌లను అమలు చేయకుండా ధిక్కరించినందుకు వీసీ రిజిస్ట్రార్‌పై కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ అయ్యిందని, ఒక కోర్టు ధిక్కరణ కేసు ఉన్న వీసీ,సీపీతో కలిసి ఆ ఎఫ్ఐఆర్‌ను తీసేసి ప్రయత్నం చేయిస్తున్నాడని, ఒక ఎఫ్ఐఆర్ కేసు ఉన్న వ్యక్తితో సీపీ పక్కన కూర్చోపెట్టుకుని ప్రెస్‌మీట్ పెట్టి అబద్దాలు చెప్పించడం దేనికి సంకేతం అని ఫిర్యాదులో తెలిపారన్నారు. కేయులో విసీ తాటికొండ రమేష్ చేస్తున్న అవినీతిని గవర్నర్‌కు వివరంగా చెప్పినట్లు తెలిపారు. అవినీతిని ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను టార్గెట్ చేసి పోలీసులతో అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతూ ఉద్యమాలను నీరు గార్చేందుకు విద్యార్థులకు ఆకస్మిక సెలవులు ఇస్తూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వీసీపై గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షులు సుదగాని మధుగౌడ్, అజయ్‌నాయక్, అంకెళ్ల శంకర్ ఉన్నారు.

## పోలీసులపట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసునమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పోలీసుస్టేషన్‌కు మధ్యవర్తిగా వచ్చిన వ్యక్తి పోలీసు అధికారులపట్ల దురుసుగా ప్రవర్తించడంతో కేసునమోదు చేసి రిమాండ్ చేసిన సంఘటన శుక్రవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాలు... జనగామ మండలం వెంకిర్యాల గ్రామ ఉపసర్పంచ్ బోయినపల్లి సిద్దారెడ్డి శుక్రవారం ఓ కేసు విషయమై పోలీసుస్టేషన్‌కు వచ్చి ఎస్ఐ సృజన్ ఇరువురుతో మాట్లాడుతుండగా సిద్దారెడ్డి తాను కూర్చున్న కుర్చీని తన్ని లేచి వెళ్లుతుండగా ఎందుకు వెళ్లుతున్నారని ఎస్ఐ సృజన్ అడిగినందుకు దురుసుగా ప్రవర్తిస్తూ ఎస్ఐతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. అక్కడే ఉన్న ఎస్ఐ తిరుపతి ఎస్ఐపై ఎందుకు అలా వాగ్వాదానికి పాల్పడుతున్నారని అడగడంతో ఎస్ఐ తిరుపతిపై కూడా దురుసుగా ప్రవర్తిస్తూ మీరు ఇక్కడ ఎలా ఉద్యోగాలు చేస్తారో చూస్తాను.. ఐదు నిముషాలలో మీ ఉద్యోగం ఊడబీకిస్తాను చూడు అంటూ వెళ్లుతుండగా ఎస్ఐ సృజన్ కూర్చోమని చెప్పగా సిద్దారెడ్డి ఎస్ఐని తోసివేసినట్లు తెలిపారు. కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రంరెడ్డి



**దేవరుప్పుల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో ఇటీవల మరణించిన లేగ అహల్యదేవి, కాడబోయిన మీనమ్మలను నల్లకుంట తండాలో ఇటీవల మరణించిన నునావత్ దశ్రు కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గం నుంచి పోటీచేయనున్న టీపీసీసీ సెల్ కన్వీనర్ యర్రం రెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ యాకసోమయ్య, దేవరుప్పుల మండల వైస్ ఎంపీపీ జి.యాకన్న, రాజేందర్, కూస భాస్కర్‌రెడ్డి, సింగారపు నర్సింగరావు, గండిపెల్లి యాకయ్య పాల్గొన్నారు.

## పోలీసులపట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసునమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పోలీసుస్టేషన్‌కు మధ్యవర్తిగా వచ్చిన వ్యక్తి పోలీసు అధికారులపట్ల దురుసుగా ప్రవర్తించడంతో కేసునమోదు చేసి రిమాండ్ చేసిన సంఘటన శుక్రవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాలు... జనగామ మండలం వెంకిర్యాల గ్రామ ఉపసర్పంచ్ బోయినపల్లి సిద్దారెడ్డి శుక్రవారం ఓ కేసు విషయమై పోలీసుస్టేషన్‌కు వచ్చి ఎస్ఐ సృజన్ ఇరువురుతో మాట్లాడుతుండగా సిద్దారెడ్డి తాను కూర్చున్న కుర్చీని తన్ని లేచి వెళ్లుతుండగా ఎందుకు వెళ్లుతున్నారని ఎస్ఐ సృజన్ అడిగినందుకు దురుసుగా ప్రవర్తిస్తూ ఎస్ఐతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. అక్కడే ఉన్న ఎస్ఐ తిరుపతి ఎస్ఐపై ఎందుకు అలా వాగ్వాదానికి పాల్పడుతున్నారని అడగడంతో ఎస్ఐ తిరుపతిపై కూడా దురుసుగా ప్రవర్తిస్తూ మీరు ఇక్కడ ఎలా ఉద్యోగాలు చేస్తారో చూస్తాను.. ఐదు నిముషాలలో మీ ఉద్యోగం ఊడబీకిస్తాను చూడు అంటూ వెళ్లుతుండగా ఎస్ఐ సృజన్ కూర్చోమని చెప్పగా సిద్దారెడ్డి ఎస్ఐని తోసివేసినట్లు తెలిపారు. కాగా, పోలీస్‌స్టేషన్‌కు పెద్దమనిషిగా వచ్చిన సిద్దారెడ్డి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా వారిపై దురుసుగా ప్రవర్తించినందుకు కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## శాంతి పట్టణ సమైఖ్య అధ్యక్షురాలిగా ఆడెపు రమాదేవి

**నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణ సమైఖ్య అధ్యక్షురాలుగా ఎన్నిక కావడంపట్ల కాంగ్రెస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేసింది. శుక్రవారం మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధిని కాంశిస్తూ నూతన మార్పుకు శ్రీకారం కోసం ఎస్ఎల్ఎఫ్(36) అధ్యక్షులు పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయ ఒత్తుడలను భాధ్యతగల అధికారుల వత్తిడిని సైతం ఎదుర్కొని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నందుకు ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులకు కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయాధికారులను నిలదీసిన రైతులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పంట నష్టపరిహారం మంజూరులో తమకు అన్యాయం జరిగిందంటూ రైతులు వ్యవసాయ అధికారులను సిబ్బందిని నిలదీసిన సంఘటన చెన్నారావుపేటో శుక్రవారం నెలకొంది. గతంలో కురిసిన అకాల భారి వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూపాయలు 10వేలు అందిస్తుంది ఇందులో బాగంగా మండలంలో వివిధ గ్రామాల్లో పంటలు కోల్పోయిన రైతులకు మంజూరు కాకపోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. భూమిలేని మరికొంత మందికి డబ్బులు రావడంతో ఇందుకు వ్యవసాయ అధికారుల అవకతవకల మూలంగానే ఇలా జరిగిందంటూ రైతులు మండి పడ్డారు. కాగ పరిహారం మంజూరుకాని వారి పేర్లను తిరిగి నమోదు చేస్తున్నారంటూ తెలుసుకున్న రైతులు వివిధ గ్రామాలనుండి అధికసంఖ్యలో వ్యవసాయ కార్యాలయంకు తరలి వచ్చారు. దీనిపై అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకుండా పోయింది. దీంతో రైతులు విసిగి వేశారిపోయారు ఇదే క్రమంలో కార్యాలయంలో ఉన్న ఏవో, ఏఈవోలను గేరవ్ చేశారు. ఓ దశలో పలువురు మహిళల రైతులు ఏఈవోపై దాడికి యత్నించారు. అధికారులే భాద్యత వహించాలని నిలదీయగా విషయం తెలుసుకున్న మహేందర్ ఆక్కడికి చేరుకొని వారిని నివారించారు.

**అధికారులపై కేసు నమోదు చేయాలి**

అర్హులైన ఎంతో మంది రైతులను మోసం చేసిన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని యువ రైతు నాయకులు తొగర్ చెన్నారెడ్డి, చింతకింది శివక్రిష్ణ, యాట శ్రీను, వంగపండ్ల రాజు, మంద శంకర్, కల్లెపు గణేష్, కొర్ర శివ, అజయ్, నూకల క్రిష్ణలు అన్నారు. ఈ మేరకు ఏవో కార్యాలయం వద్ద వారు రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం ఎస్సై మహేందర్‌కు లిఖిత పూర్వకంగా పిర్యాదును అందించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఏఈవోలపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

పోలీసులకు ఏఈవో పిర్యాదు కాగ తన విధులకు ఆటంకం కలిగించి ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఏఈవో స్మిత పోలీసులకు పిర్యాదు చేసింది. తాము ప్రభుత్వ నిబందనలు మేరకే పనిచేస్తున్నాము తప్ప తాము ఎవరిని మోసం చేసే ఉద్దేశం లేదన్నారు.




## 3లక్షల 80 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3 లక్షల 80 వేల సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఖానాపురం మండలం దబ్బిరిపేట గ్రామానికి చెందిన ఆకారపు కిష్టయ్యకు రూ. 80వేలు నర్సంపేట మున్సిపాలిటి 21వ వార్డుకు చెందిన వేముల రాజేష్ గౌడ్, 4వ వార్డుకు చెందిన సంపంగి కావ్య ఎమ్మెల్యే పెద్ది అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని అన్నారు. తెల్లరేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని అన్నారు.

## సంక్షేమ పథకాల అమలు బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం : ఎమ్మెల్యే పెద్ది



నల్లబెల్లి సెప్డెంబర్ 8 ప్రభాతవార్త

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు అమలు చేయడం ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రాబమానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొదిలి శోభన్, మాజీ సొసైటీ డైరెక్టర్ కామర విమల తొ పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పాపార్టీలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందించే లక్ష్యంగా ముందుకు సాగుతున్న విషయాన్ని గమనించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నారని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొదిల. శ్రీకాంత్ మేరుగు మధు, అక్కలిపల్లి రాజేష్, కామెర రాములు, వీరన్న, బుద్ది మైనర్, మునగాని రామన్న లతో పాటు 15 కుటుంబాలు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఎమ్మెల్యే పెద్ది ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్యన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, స్థానిక సర్పంచ్ కలకోటి కిరణ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, శోభన్, ప్రతాప్ సింగ్, క్లస్టర్, ఇంచార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నరేంద్రమోడీ బిఆర్ఎస్ ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రభుత్వాలను గద్దె దిగాలి : సిపిఐ




నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ధరలు నియంత్రించలేని బిజేపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బిఆర్ఎస్ ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రభుత్వాలను గద్దె దిగాలని సిపిఐ నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజేపి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు విపరీతంగా పెరిగి నిత్యవసర వస్తువులు ఉప్పులు, పప్పు, అల్లం, ఎల్లిగడ్డ, బియ్యం, నూనె, కూరగాయలు ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితిలోకి నెత్తి వేయబడుతున్నారని అన్నారు. జీఎస్టీ పేరుతోటి ప్రజల్ని దోపిడి చేస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను రాష్ట్రంలో ఆధికారం ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా మద్దతు తెలియజేస్తూ మేము బిజెపికి వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం కొనసాగిస్తుందని ప్రజలు ఈ రెండు పార్టీల దోపిడి విధానాన్ని పసిగట్టి రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, పాలక కవిత, దిడ్డి పార్థసారథి, పిట్టల సతీష్, అంస మంజూల, తిట్టే మమత రాధ, రాబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను భయపెట్టి లబ్ధి పొందిన కాంగ్రెస్ నాయకులు



ఖానాపురం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ అధికారులను మబ్బెపెట్టి, బెదిరించి పంట నష్ట పరిహారం చెక్కులను పొందారని ఎంపీపీ వేముల పల్లి ప్రకాశ్‌రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటనర్సయ్య అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు మొక్కజొన్న సాగు చేయకున్నా 90 వేల చెక్కును పొందారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదర్శరైతుల పేరుతో లక్షల రూపాయలు దోచుకుతి న్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు సిగ్గుఉంటే ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను చిత్తశుద్ధితో ప్రభుత్వానికి వెనక్కు పంపించాలన్నారు. మీరు వివరాలు దొంగతనంగా నమోదు చేయించుకునే క్రమంలో తోటిరైతులకు కూడా ఎందుకు రాయించలేదని ప్రశ్నించారు. లక్షల రూపాయల పరిహారాన్ని పొంది ధర్నాలు చేయడం సిగ్గుచేటుఅన్నారు. పంటనష్ట పరిహారం బిఆర్ఎస్ వారికే అధికంగా రాలేదన్నారు. ప్రస్తుతం వచ్చిన చెక్కులను సైతం రైతులకు అందకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. పంట నష్టం చెక్కులపై త్వరలో విచారణ సైతం జరుగనుందని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ వేణు, క్రిష్ణ, అశోక్, సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీల్లారా.. ఇకకనైనా మేల్కోండి.. బీసీలు సగం.. బీసీలకు సగం..

నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్ లో ఈ నెల 10న రోజున జరిగే సింహ గర్జన సభ ఉద్దేశం రానున్న ఎన్నికల్లో అన్ని కాజకీయ పార్టీలు బీసీ లకు జనాభా ప్రాతిపదికన 60 నుంచి 70 సీట్లు ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మరియు నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జీ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బీసీలు సింహ గర్జన సభ వాల్ పోస్టర్లను నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం కార్యాలయంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్యగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ నర్సంపేట గౌడ సంఘం డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్ ల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాద్ లోని సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్ లో జరిగే బీసీల సింహ గర్జన సభ మన ఆత్మగౌరవ పోరాటం అని మనఅందరి బ్రతులకులు మార్చే చారిత్రక పోరాటం కావున నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ కులాలకు చందిన వారు ఇంటి కో మనిషి, ఊరు కో బండి చొప్పున హైదరాబాద్‌కు దండు కట్టాలని పిలుపుచ్చారు. ఈ బీసి రాజకీయ సత్తాను ఐక్యతను సాటి చెప్పుతూ ఆగ్రకుల ఆదిపత్య పార్టీలపై సమర భేరి మోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గంగాని సాంబయ్య, బీసీ సంఘం పట్టణ కన్వీనర్ మర్రి క్రాంతికుమార్, బొమ్మగాని కుమార స్వామి గౌడ్, ఆర్థిక కార్యదిర్శి కోల వెంకటేశ్వర్ల గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి కొమురయ్య, చుక్క కనకయ్య, పాలకుర్తి కృష్ణ, గండు స్వామి, జూలూరి సత్యం, దొమ్మటి కుమారస్వామి, గాదెగోని బిక్షపతి, సురేష్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంగపేట మండలంలో సీతక్క సుడిగాలి పర్యటన



**మంగపేట సెప్టెంబర్8, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో సుమారుగా 50మంది వివిధ పార్టీల నుండి ఇందిరానగర్‌కు చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ములుగు ఎమ్మెల్యే, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. శుక్రవారం కమలాపురంలోని ఇందిరానగర్‌లో పార్టీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందిరా కాలనీలో సుమారుగా 50మంది మహిళలు పార్టీకి ఆకర్షితులై సీతక్క సమక్షంలో చేరారు. మంగపేటలో 50మంది చేరిక పార్టీ కండువాలు కప్పిన సీతక్క.మంగపేట మండల కేంద్రంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టివీ హిదయతుల్లా, పూణెం ప్రశాంత్ ఆధ్వర్యంలో గంపోనిగూడెంలో సుమారు 50మంది అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి సీతక్క పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పెదల పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలకు అండగా ఉంటామని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సీతక్క కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి సీతక్క. మంగపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, ధూళిపాళ బాలక్రిష్ణ, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , కొంకతి సాంబశివరావు, కారుబోతుల నర్సయ్య, వేమా రవి, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, బెదర సత్యనారాయణ, తాలూకా సంపత్, తోట అశోక్, చింతం రవి, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## వధువరులను ఆశీర్వదించిన పొదెం క్రిష్ణ ప్రసాద్

### హాజరైన టిఎస్‌డబ్ల్యుటియు రాష్ట్ర, జిల్లా బాధ్యులు



**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నటరాజ్ ఫంక్షన్ హాలులో జరిగిన టిఎస్ డబ్ల్యూటియు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్యాల దయాకర్ రెడ్డి-రజిత దంపతుల కుమారుడు శ్రీరామసాయి రెడ్డి వివాహం తేజస్వినీ రెడ్డితో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తెలంగాణ లోని టిఎస్ టిడబ్ల్యూటియు వివిధ జిల్లాలు, మండలాల బాధ్యులతో పాటు ఆదివాసీ సంఘ నాయకులు హాజరు కాగా వారిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ప్రజాసేవ కోసమే ఉద్యోగానికి ముందస్తు పదవీ విరమణ తీసుకోవడం జరిగినట్లు వారికి వివరించారు. ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై ఆదివాసీ హక్కుల కోసం పోరాటాలు చేయక తప్పదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాములు (ఖమ్మం), జాక్ టిడబ్ల్యూ ఐర్మన్ లింగాల శ్రీరాములు (వరంగల్), రాష్ట్ర బాధ్యులు నైతం లక్ష్మణ్ (ఆదిలాబాద్), రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ బానోత్ గోపాల్, పీజీహెచ్‌ఎంల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కల్తీ శ్రీనివాస్ (కర్లపల్లి), వాసం సారంగపాణి (చిన్నబోయినపల్లి), శివరాజ్యం పీజీహెచ్‌ఎం మాదరం తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**-మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చింత క్రాంతి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. ఆదివారం మడల కేంద్రంలోని కాకతీయ కమ్మ సేవ సంఘం నందు గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడును అని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క, జిలాన అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ విచ్చేయుచున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో యువత భవిష్యత్తు అంధకార భందురమైందని, యువతను పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. యువత భవిష్యత్తుగా జరుగుతున్న ఈ సమావేశానికి మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## అమర్ కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క

**మంగపేట సెప్టెంబర్8, ప్రభాతవార్త**



మంగపేట మడంలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి తల్లి పుష్పావతి ఇటీవలె మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శుక్రవారం ఆయన ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సీతక్క ధైర్యాన్ని చెప్పారు. షోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, మండల బీసీసెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, ధూళిపాళ బాలక్రిష్ణ, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , కొంకతి సాంబశివరావు, కారుబోతుల నర్సయ్య, వేమా రవి, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, బెదర సత్యనారాయణ, తాలూకా సంపత్, తోట అశోక్, చింతం రవి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి మృతుల కుటుంబాల సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామానికి చెందిన బొబ్బ మల్లారెడ్డి ఇటీవల మృతి చెందగావారి కుటుంబ సభ్యులను సీతక్క పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా మండలంలోని రాంనగర్ పంచాయతీ ఎల్బీనగర్ గ్రామానికి చెందిన సనప రాజ్యలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా సీతక్క పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ఇన్చార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రసపుత్ సీతారాంనాయక్, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన కేయూ రిలే నిరాహారదీక్షలు



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 8 ప్రభాతవార్త :**

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని యూనివర్శిటీ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్ డిమాండ్‌చేశారు. రాష్ట్రం లోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం సలహాదారులు డాక్టర్ ఈ.అంజన్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అంజన్‌రావు మాట్లాడుతూ గత 130రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ అనిల్‌కుమార్, వాణి, సంతోష్‌కుమార్ కూర్చోగా డాక్టర్ చిర్రా రాజు, డా.ఏటీబీటీప్రసాద్, ఆర్డిప్రసాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ గడ్డం కృష్ణ, రాజన్‌బాబు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, సరిత, కల్ప. భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోని విద్యాశాఖ సమగ్ర శిక్షాలో ఒప్పంద ఉద్యోగులు చేపడుతున్న రిలే నిరాహారం దీక్ష, ధర్నా నిరసనలో భాగంగా ఐదవ రోజు కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 32500 రూపాయల జీతం ఇస్తున్నారని, తెలంగాణలో మాత్ర ం కేవలం రూ. 19500 లు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మాకు జరుగుతున్న అన్యాయాన్ని చూడలేక నల్ల బ్యాడ్జిలు ధరిస్తునా ్నమని, న్యాయమైన కోరికలు తీర్చాలని, ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, భూపాల్ నగర్ హెడ్ మిస్ట్రేస్ వి. నాగేశ్వరి, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వాసుదేవా రెడ్డి పాల్గొని తమ మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు అజ్మీర భరత్ అరుణ్ నాయక్, చిరంజీవి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, చందన, ఉమాదేవి, యశోద, ఏపీఓ, సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవి ఉద్యోగులు, పిటిఐలు, మెసెంజర్లు తదితరులు 80



## కోదండరామస్వామి ఆలయంలో పల్లకిసేవా



**లింగాలఘణపురం, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం నవాబుపేటలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా దేవాలయం సాంప్రదాయం ప్రకారం గురువారం సాయంత్రం తొట్టెలోవేసి ప్రత్యేక పూజల అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగిందని, శుక్రవారం ఉదయం ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవ నిర్వహించి భక్తులతో ఉట్లుకొట్టి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ కుర్రెములమోహన్, రవితేజ, వసంత, సరోజిని, రమేష్, ఎల్లగౌడ్, అర్చకులు లక్ష్మీ, సింహాచార్యులు, కృష్ణమూర్తి చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగాలి



ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రభుత్వ రూపానికి పునాదులు అని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛా, న్యాయమైన ఎన్నికల భావన ప్రధానంగా రాజకీయ స్వేచ్ఛ, సమానత్వానికి సంబంధించినవని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరూ ఎవరికి బానిసలు కాదని, బానిసత్వంలో ఉండరాదనీ, ఓటర్ వ్యక్తిగత హక్కులు, సామాజిక రాజకీయ స్వేచ్ఛ కలిగి ఉంటారని వారి హక్కును కాపాడే బాధ్యత పోలీస్ శాఖపై ఉందని ఆయన తెలిపారు. నిష్పక్షపాతమైన ఎన్నికల కోసం నియోజకవర్గాల డీలిమిటేషన్, ప్రిపరేషన్, రివిజన్ లేదా ఎలక్టోరల్ రోల్స్ మరియు ఇతర ప్రాథమిక అంశాలను ఎస్ ్ర అధికారులకు తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల కోణంలో పోలీస్ స్టేషన్ ల వారీగా తమ పరిధిలోని ప్రాంతంలో దుర్బలత్వ సి ్తిని, కఠినత్వాన్ని అంచనా వేయడం, ఇబ్బంది పెట్టే వారిని బైండోవర్ చేయడం, అక్రమ మద్యం మరియు మత్తు పదార్థాల రవాణా అడ్డుకట్ట వేయడం, ఎన్నికల్లో పాటించాల్సి న నియమాలు, వీవీపీల భద్రత, ఎన్నికల సంబంధిత నేరాలను నమోదు చేయడం వంటి అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో డిఎస్పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కిరణ్, సిఐలు మేకల రంజిత్ కుమార్, శంకర్, తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్, ములుగు ఎస్సై వెంకటేశ్, వెంకటాపూర్ ఎస్ఐ తాజోద్దీన్, పస్రా ఎస్ఐ మస్తాన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి దళితబంధు ఇవ్వాలని ధర్నా



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**
అర్హులైన దళితులందరికీ దళితబంధు పథకం అమలు చేయాలని మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో దళితులు ప్రధానరహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సిఎం డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అర్హులైన మాకు దళితబంధు, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు అమలుచేయకపోతే ఎమ్మెల్యే, ఎంపి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు పాల్గొన్నారు.

## బుద్ధారం గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారు..

### బిఆర్ఎస్‌లో చేరిన యువకులను బెదిరిస్తున్నారు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహ రావు



**గణపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
బుద్ధారంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరితే బుద్ధారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బుద్ధారం గ్రామ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అన్నారు. ఎమ్మెల్యే బుద్ధారం గ్రామాన్ని అభివృద్ధి కోసం ప్రతిసారి కృషి చేస్తుంటే బుద్ధారం కాంగ్రెస్ నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు గ్రామం అభివృద్ధి కాకుండా లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే ఎస్సీ కమ్యూనిటీ బిల్డింగ్‌కి అడ్డుకట్టల మారి నిర్మాణం కాకుండా నిలిపివేశారని తెలిపారు. 10లక్షల రూపాయల సిసి రోడ్ మంజూరు చేసి ప్రొసీడింగ్ ఇవ్వగా స్థానిక సర్పంచ్‌తో తీర్మాణం ఇవ్వకుండా బుద్ధారం గ్రామాభివృద్ధిని నిలిపి వేస్తున్నారని తెలిపారు. ఇక్కడి యువత తెలివైన నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే చేసే అభివృద్ధిని చూసి వారంతట వారే మేము మీపార్టీలోకి వస్తాం, మంచి చేసే ఎమ్మెల్యేని మళ్లీ గెలిపించుకొని మాఊరిని అభివృద్ధి చేసుకుంటాం అన్నారని తెలియజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అంబటిపల్లి సంపత్ రావు, కొయ్యల భద్రయ్య, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, దాయిద రంజిత్, కట్ల పవన్, నరేష్, రహీం, ప్రసాద్, రియాజ్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఎంపీడీవో



**ఐనవోలు,సెప్టెంబర్08,ప్రభాతవార్త**
ప్రజలకు సేవ చేయాల్సిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆరోపించారు.మండలానికి 30కిలో మీటర్ల దూరంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రంఅందించుటకు వెళ్లగా కాలి కుర్చీ దర్శనం ఇచ్చినట్లు తెలిపారు.మధ్యాహ్నం 2గంటల వరకు వేచి ఉన్నప్పటికీ ఎంపీడీవో రాకపోవడంతో కాలిగా ఉన్న కుర్చీకి వినతిపత్రం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.స్థానికంగా ఎంపీడీవో కార్యాలయం లేకపోవడంతో వారి ఇష్టారాజ్యం అయిందన్నారు.ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టేవరకు స్థానికంగా ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి విధులకు దుమ్మా కొట్టి కార్యాలయానికి రాకుండా ఉన్న ఎంపీడీవోపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,మండల నాయకులు తాళ్లపల్లి వెంకటరమణగౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్,వినయ్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల అభిమానం అనిర్వచనీయం




**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**
దివ్యాంగులకు మనం ఇచ్చే శిక్షణ వల్ల వారు చూపించే అభిమానం అనిర్వచనీయమైందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ ఖమ్మం వారు డెఫ్, బ్లైండ్‌నెస్ మీద ఒక్కరోజు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. డెఫ్ అండ్ బ్లైండ్ వారికి విద్య నేర్పించాలంటే ఎంతో ఓపిక ఉండాలన్నారు. దైవ సంభూతులుగా జన్మించినటువంటి దివ్యాంగులకు మనం చేసే ప్రతి కార్యక్రమం చాలా అమూల్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మైదాన్ అజాద్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఉద్యమించాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శుక్రవారం ఐడిఓసిలో పర్యావరణంపై రూపొందించిన పోస్టర్, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్లాస్టిక్‌ను వినియోగించకుండా గుడ్డసంచిలను ఉపయోగించుకోవాలన్నారు. స్కూల్ ఎర్త్‌క్లబ్స్ భూ పరిరక్షణకు యువ నాయకత్వాన్ని అందిస్తున్నందున స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆరు జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతుండగా మహబూబాబాద్‌లో పది పాఠశాలలు ఎంపిక చేయడమే కాక ప్రారంభించుకోవడంలో కూడా ముందున్నామన్నారు. యువ ఎర్త్‌లీడర్‌లకు బ్యాడ్జీలను అందజేసి గుర్తింపునిచ్చారు. అనంతరం భూ పరిరక్షణకు పాటుపడుతామని వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రమాదేవి, ఛత్రునాయక్, సూర్యనారాయణ, రామారావు, అప్పారావు, ఫౌండేషన్ బాధ్యులు రవీంద్రరావు, లీలాలక్ష్మారెడ్డి, వెంకటేష్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వల్మిడి చరిత్రను చాటిచెప్పిన ఎర్రబెల్లి




**పాలకుర్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
వాల్మీకి రచించిన వల్మిడి చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పసునూరి నవీన్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాయంను పునఃనిర్మించారని అన్నారు. వల్మిడి చరిత్రను ప్రపంచానికి తెలియచేసే విధంగా అన్ని తానై గుడిని, గుడిచుట్టు రోడ్లను నిర్మించారన్నారు. సమావేశంలో పార్టీనాయకులు అశోక్‌రెడ్డి, ముస్కు రాంబాబు, ఎల్లయ్య, కత్తిసైదులు, జైహింద్, నీరటి సోమయ్య, చెరుకు రాములు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండాలి

### ఎఆర్ఓ జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 08**

ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండాలని ఎఆర్ఓ జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నియోజకవర్గంలోని వరంగల్, ఖిల్లా వరంగల్ ఎఇఆర్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జారీ చేసిన ఎస్ఎస్ఆర్‌లో నియోజకవర్గంలోని ఓటరు జాబితాలోని బిఎల్ఓల ద్వారా పరిశీలించి ఎఎస్‌డిల పరిశీలించి రిమార్కులతో కూడిన చెక్‌లిస్ట్ జాబితాను అందజేయాలని సూచించారు. ఈసమావేశంలో బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, సిఎం హెచ్ఓ రాజేష్, వరంగల్, ఖిల్లా వరంగల్, తాసీల్దార్‌లు ఇక్బాల్, నాగేశ్వరరావు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రతీ భారతీయుని స్వరం మేరీ మట్టి మేరీ దేశ్

### నామట్టి నా ఇల్లు నాదేశం ప్రతీ భారతీయుని నినాదం కావాలి

### ప్రతీ ఇంటి నుండీ పవిత్ర మట్టిని భాధ్యతగా ఢిల్లీకి చేరవేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరీ మట్టి మేరీ దేశ్ లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర వాటిక నిర్మాణానికి 32,33,39,40,41,42 డివిజన్ అధ్యక్షులు బాధ్యులు శ్రీరామోజు మోహణ చారి, పొడి శెట్టి శ్రీనివాస్, మాచర్ల చిన్నారావు, మాచర్ల రవీందర్, ఒంటెల ప్రసాద్, నాయకులు చిలువేరు రాజేందర్ ల ఆధ్వర్యమంలో శంబుని పేటనుండి పెరుకవాడ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు ఇంటింటికి మేరీ మట్టి మేరీ దేశ్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ భారతదేశం లోని ప్రతీ పౌరుడు ప్రతీ హిందూ స్వరం మేరీ మట్టి మేరీ దేశ్ అని గర్వంగా ఫీల్ అవ్వాలని అన్నారు. ప్రతీ ఇంటినండి పవిత్ర మట్టిని సేకరించి పంపించాల్సిన బాధ్యత తీసుకోవాలని దేశం పై ప్రేమను మక్కువను చూపాలని అన్నారు. మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమానికి దేశంలోని ప్రతీ ఒక్కరూ పార్టీలకు మతాలకు అతీతంగా భారతీయలుగా పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. పార్టీలు వేరైనా మతాలు వేరైనా మనది ఒకే దేశం అన్నది సాటి చెప్పాల్సిన అవసరం ఉన్నదని దేశ ఐక్కత చూపించాలని లేకుంటే ప్రతీ ఒక్క వెధవ హిందువుల గురించి సనాతన ధర్మం గురించి హేళన చేసి మాట్లాడుతారని అన్నారు. జీ 20తో ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూస్తుంటే అధికార దాహం కోసం సెక్యులర్ పార్టీలతో కలిసి హిందూ ఇజం పై దాడులు చేస్తున్నారని దేశంలోని హిందూ వాదులు అందరూ ఏకథాటిపైకి వచ్చి ధర్మాన్ని దేశాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, నాయకులు వన్నాల వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్, బైరి నాగరాజు, గోనె రాజయ్య, పోలేపాక జనార్ధన్, మైదం సుదర్శన్, 40వ డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆమంచ శ్యాం సుందర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార భారతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### జిల్లా అధ్యక్షులు డాక్టర్ బందెల మోహన్‌రావు



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 08**

తరతరాల మన చరిత్ర మనకందించిన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైనటు వంటి లలిత కళలను ప్రామాణికం చేసుకుని తద్వారా వ్యక్తిలో సంస్కారాలను నింపుతూ పని చేస్తున్నటువంటి సంస్కార భారతి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్కార భారతి, శారదా హైస్కూల్ సంయుక్తంగా నిర్వహించిన వేడుకల్లో సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బందెల మోహన్‌రావు ప్రారంభించి మాట్లాడారు. ద్వాపర యుగంలో చిన్నికృష్ణునినన చంపడానికి పూతన అనే రాక్షసి తన విషపు పాలతో ప్రయత్నిస్తే నేడు ఇంటింటికి పాల ప్యాకెట్ల రూపంలో కలుషితమైన పాలు చిన్నారుల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. ఈ వేడుకల్లో చిన్నారులందరూ కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించారు. శారద హైస్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, జిల్లా కన్వీనర్ వెంకటరెడ్డి, కోశాధికారి రాయిల్ల రవి, పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడవెల్లి సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ అవగాహనపై ర్యాలీ

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పోషణ అవగాహనపై శుక్రవారం నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం భీమదేవరపల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి ఈ నెల 30 వరకు పోషక మాసం కార్యక్రమాల అంగన్వాడి కేంద్రల్లో పిల్లల ఎదుగుదలకు తల్లిపాల ప్రాముఖ్యతను కిశోర బాలికల తీసుకునే పోషక విలువల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఎదిగే పిల్లలకు పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాతూరి రమ ఆంజనేయులు కోఆప్షన్ సభ్యులు షరీపుద్దీన్ సూపర్వైజర్ సుశీల అంగన్వాడీ బేగం అరుణ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కెటిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్:**

ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తనపై నమ్మకంతో వరంగల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా రెండోసారి ప్రకటించడం పట్ల ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## ఖాజీపేట ఉర్సు ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

### కాజీపేట ఎసిపి డేవిడ్ రాజ్

**వరంగల్ క్రైం సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:**

అత్యంత వైభవంగా ఈ నెల 13 నండీ 15 వరకు జరిగే ఖాజీపేట ఉర్సు దర్గా ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయుటకు కాజీపేట ఇన్స్పెక్టర్ ఎస్.రాజు ఆధ్వర్యంలో కాజీపేట ఎసిపి డేవిడ్ రాజ్ పర్యవేక్సించారు. శుక్రవారం కాజీపేట ఉర్సు దర్గా పీఠాదిపతులతో కమిటీ సభ్యులతో ఎసిపి ఉత్సవాల తీరు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించు కోవాలని ఏదైనా అవసరం ఉంటే పోలీసులు అందుబాటులో ఉంటారని సూచించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు మంచి నీటి వసతులు అత్యవసర వైద్యం లాంటి ఎమర్జెన్సీ సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఉర్సు దర్గా పీఠాదిపథి ఖుస్రో పాషా, కార్యవర్గ సభ్యులు తదితురులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం వేడుకలు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఆరెపల్లె దామెర తదితర గ్రామ పంచాయతీలో అంగన్వాడి టీచర్లు గ్రామంలో పోషన మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంగన్వాడి టీచర్లు సూదిరెడ్డి కరుణ మాట్లాడుతూ పోషన మాసములో పిల్లలకు సరైన సమయంలో పోషకాలు అందించాలని పోసకాల గురించి గ్రామపంచాయితీ కూడలి నుండి గ్రామములో పోషక విలువల గురించి కిషోర బాలికలకు గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూర్గులా రామారావు, ఉపసర్పంచ్ పోతర బోయిన రమ, గ్రామస్థులు గర్భిణీ స్రీలు భాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించి ఆర్థిక సాయం అందించిన డా.పి విజయచందర్‌రెడ్డి

**నడికూడ,ప్రభాతవార్త:**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన లక్కం పెద్ద వెంకటయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బీజేపి పరకాల నియోజక వర్గవ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా.పెసరు విజయచందర్‌రెడ్డి వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాలర్పించారు. తక్షణమే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా మండల అద్యక్షుడు కూనూరు వీరస్వామి, పరకాల పట్టణ ప్రధానకార్యదర్శి గాజుల నిరంజన్,జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాసగాని రాజుకుమార్,బండి రాజేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు తీర్చాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రభుత్వ పాలకులకు కనువిప్పు కలిగి విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారందరికి ఉద్యోగ భద్రత,మినిమం టైం స్కేల్‌ను అందించాలని జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు అప్పడి చంద్రారెడ్డి, బానోతు భగవాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపట్టిన ఐదవ రోజు దీక్షలో పాల్గొన్న ఉద్యోగులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. రిలేనిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపి ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల అరకొర వేతనాలు తీసుకుంటున్న వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావంతులు అయి ఉండి అన్ని అర్హతలు కలిగినప్పటికీ నేటికీ కనీస వేతనాలు రాక ఏళ్ల తరబడిగా కష్టపడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో రోడ్డపైకి రావాల్సి వచ్చిందన్నారు. ఇతర శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లు విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను సైతం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటం వద్ద మోకాళ్లపై కూర్చుని భజన చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. దీక్షలకు విశ్రాంత ఉపాధ్యాయుడు రాపాక లక్ష్మణ్ హాజరై సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు గోలి రవీందర్‌రెడ్డి, బైరగోని దయాకర్, తాడూరిరమేష్, జ్ఞానానందం, దిలీప్, రాజ్‌కుమార్, ముత్యాల ప్రవీణ్, సురేందర్, విష్ణు, లింగయ్య, రజిత, రాజేశ్వరి, రజిత, ఝాన్సీ, రాణి పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కడియం



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖమాత్యులు కల్వకుంట్ల తారక రామరావును స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో శుక్ర వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గ పరిస్థితులపై చర్చించి బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం అనుసరించబోయే కార్యాచరణను మంత్రికి వివరించినట్లు సమాచారం.

## రాజకీయ లబ్ధికోసం ప్రజాధనం దుర్వినియోగం



పాలకుర్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : రాజకీయ లబ్ధికోసం దేవుళ్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ఎంతో అంగరంగ వైభవంగా సుమారు 60కోట్ల రూపాయలతో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించారని కేవలం రాజకీయ లబ్ధికోసం కోట్లరూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ నాణ్యతలేని కట్టడాలు నిర్మించడం మూలంగా ధ్వజస్తంభం విరిగిపోవడం అరిష్టంగా ప్రజలు భావిస్తున్నారని ఆమె తెలిపారు. ఆగమేఘాల మీద నిర్మించిన దేవాలయం కేవలం రాజకీయ లబ్ధికోసం దేవుడి పేరుతో తన ఖజానా నింపుకోవడానికి చేసిన పని తప్పితే దేవ భక్తితో చేసింది కాదన్నారు. 50కోట్ల రూపాయల పనులు ఇక్కడ ఏం జరగలేదని, కేవలం రాబోయే ఎన్నికల దృష్ట్యా దేవుడి పేరుతో ఓట్లు రాబట్టుకునేందుకు ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లోఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి, జలగం కుమార్, భాస్కర్, మహేందర్‌రెడ్డి, నీరటి చంద్రయ్య, రామ్‌రెడ్డి, సురేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల గుండాయిజం నశించాలి



కొడకండ్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : మండలంలోని మైదం చెరువుతండాలో శుక్రవారం మండలపార్టీ అధ్యక్షుడు సింధే రామోజీ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల గుండాయిజం నశించాలని, బీఆర్ఎస్ నాయకులపై రౌడీయిజం చేస్తున్న వారిని ప్రోత్సహిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి తగిన రీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింధే రామోజీ హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీను, కోఆప్షన్ సభ్యుడు శోబన్, యూత్ అధ్యక్షుడు దేవన్నను కాంగ్రెస్ నాయకులు కారణంలేకుండా కొట్టి తీవ్ర పదజాలంతో దూషించడం తదితర వివరాలను ఆయన సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌నాయకులపై ఎంపీపీ దరావత్ జ్యోతి, మార్కెట్‌చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ కౌన్సిల్ సభ్యుడు అంది యాకయ్య, స్థానిక సర్పంచ్ మహేష్‌నాయక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి దయన్న కార్యకర్తలకు క్రమశిక్షణ కలిగి ఉండాలని చెబుతుంటారని ఆ క్రమశిక్షణ కారణంగానే కాంగ్రెస్ నాయకులను ఏమీ చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అనంతరం నీలిబండ తండా గ్రామానికిచెందిన జి.సుమన్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా రూ.45,500 విలువైన చెక్కును బాధిత కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో దికొండ వెంకటేశ్వర్‌రావు, జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, ఆసిఫ్, కోటగిరి కుమార్, భూక్య మంగ్యానాయక్, తండా రమేష్, దేశగాని సతీష్, తండా ఉపేందర్ సర్పంచ్ రాజ్‌కుమార్, సోమని నాయక్, కోఆప్షన్ సభ్యులు శోభన్, యూత్ అధ్యక్షులు దేవన్న, మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటిసంవత్సరం ప్రవేశంకోసం అడ్మిషన్లు ప్రారంభం



జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం అడ్మిషన్లు జరుగుతున్నవని కళాశాల ప్రిన్సిపల్ ఎం.హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆసక్తిగల అభ్యర్థులు కళాశాలలో సంప్రదించి దరఖాస్తు పూర్తిచేసి తగిన జిరాక్స్ కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. తమ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ డాటా సైన్స్, బీజడ్సీ, ఎంజడ్‌సి, బీకాం(సీఎ), బీకాం(జనరల్), బీఏ గ్రూప్‌స కలవు అని తెలిపారు. ఎస్టీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని, బీసీ, ఎస్సీ, ఓసీ, ఎన్‌సీసీ ఆర్ఫాన్ అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్తులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ హరిప్రియ తెలిపారు. మరిన్ని వివరాలకు 9949698695 లేదా 9398051182 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న ఉడుగుల రమేష్



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గ ప్రభారి ఉడుగుల రమేష్ శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బీజేపీ పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవచేయాలనే తలంపుతో ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లిసుభాష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్‌గౌడ్, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రామకోటినాయక్, మోర్చ జిల్లా అధ్యక్షులు మహిపాల్, దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సహాయం

లింగాలఘణపురం, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : మండలంలోని నవాబుపేటలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, నవాబుపేటలో పూర్వ విద్యార్థులు 2010-11 సంవత్సరంలో ఎస్ఎస్‌సీ చదువుకున్న విద్యార్థులు వారితో విద్యాభ్యాసం చేసిన పెండ్లి స్వాతి పటేల్‌గూడెం గ్రామంనుంచి నవాబుపేటకు వచ్చి చదువుకునేదని, స్వాతికి వివాహమై ముగ్గురు సంతానం కాగా ఆమె భర్తనాగరాజు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్న విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అంతా ఏకమై రూ.47వేలను స్వాతికి పిల్లల చదువులకోసం అందచేసినట్లు తెలిపారు.



# ఘన్‌పూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్ఠానం అవకాశం కల్పిస్తే స్టేషన ఘన్‌పూర్ గడ్డపై కాంగ్రెస్ ఎండా ఎగురవేయడం ఖాయమని రిటైర్డ్ అడిషనల్ డీసీపీ చంద్రపలకల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు నిరుపేదలకు చేయూత ఇవ్వడానికి తాను రాజకీయ రంగప్రవేశం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకవేళ టికెట్ వచ్చినా రాకపోయినా అధిష్ఠానం ఆదేశానుసారం పార్టీలో క్రియాశీలకంగా ఉంటానన్నారు. అదే విధంగా అడ్వకేట్ వృత్తిని చేసుకుంటూనే కొంత భూమిని లీజుకుని తీసుకుని అందులో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు సహకారం అందించడానికి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రభాకర్ తెలిపారు. సమావేశంలో కన్న తిరుపతి, ఎస్.ప్రధాన్, స్వీకృత్, షేక్ అబీద్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికైన ప్రభాకర్‌కు సన్మానం



దేవరుప్పుల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రభాకర్ ఎంపికై ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ప్రశంసాపత్రంతోపాటు రూ.పదివేల చెక్కును అందుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్‌ను అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది



బచ్చన్నపేట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : సాంకేతికతలో ఎన్నిమార్పులు వచ్చినా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం లేదని, ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలస్థాయిలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జడ్పీ విభాగం నుంచి ఎ.అన్నపూర్ణ, వి.రాజేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, మండలపరిషత్ విభాగం నుంచి ఎం.నవీన్, సత్తిరెడ్డి, రమాకుమారి, మోడల్‌స్కూల్ సుధాకర్, కేజీబీవీ నుంచి సుమలతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంక్షేమ నిధి శాశ్వత అధ్యక్షులు వేముల బాలరాజు, జిల్లా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఎల్లారెడ్డి, పి.చంద్రశేఖర్‌రావు, లక్ష్మయ్య, యాదయ్య, మండలశాఖ బాధ్యులు సంతోష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



దేవరుప్పుల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : ఈనెల 10వ తేదీనుంచి దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటింటి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొని ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, కృష్ణ, గ్రామ యూత్ అధ్యక్షుడు ఉప్పునూతల సురేష్ పిలుపునిచ్చారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా



పాలకుర్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని అందరికి అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బమ్మెర గ్రామానికిచెందిన ఆలకుంట్ల కొమురయ్య ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి దయాకర్‌రావు పాలకుర్తిలో ఆయన చికిత్స పొందుతున్న ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మంచి వైద్యసేవలను అందించాలని అక్కడి వైద్యులను ఆదేశించారు.

## అంగరంగ వైభవంగా గోకులాష్టమి వేడుకలు

జఫర్‌గడ్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : శ్రావణమాసంలో ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకల అనంతరం మండలకేంద్రంలో అంగరంగ వైభవంగా గోకులాష్టమి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఉన్నటువంటి లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలు వేదపండితుల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవానికి ప్రజలు మంగళహారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి దర్శనం చేసుకున్నారు. అనంతరం గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జారుడు స్తంభంపై ముదిరాజ్ యువకులు తెచ్చే ముడుపు కార్యక్రమాన్ని, ఉట్టి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో హాజరై వీక్షించి సంతోషం వ్యక్తంచేశారు.



## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కొడకండ్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : మండలంలోని రామవరం గ్రామం జాలబాయి గడ్డనుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మండల అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నక్కసారయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ వార్డుసభ్యుడు సోమారం మల్లేష్, ఎడెల్లి దశరథ ఇటికాల ఎల్లయ్య, ఇటికాల నర్సయ్య, వెంకన్న, మచ్చ వెంకటయ్య, శ్రీరాముల ప్రశాంత్, జమీన్ సోమయ్య, శంకర్, బొడ్డు యాదగిరి తదితరులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి నూనె మంతల సోమనర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, ముసురం రవీందర్, పాశర్లనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోడోనికుంట తండా గ్రామ కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటీ ఎన్నిక



కొడకండ్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : మండలంలోని బోడోని కుంట తండా, గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని శుక్రవారం మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అనంతరం సురేష్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీని నియమించడం జరిగింది. కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతీ ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రతీ ఒక్క కార్యకర్త సహాయ సహకారాలు పార్టీకి అందించాలని కోరారు. గ్రా పార్టీ అధ్యక్షులుగా బానోతు రవి, ఉపాధ్యక్షులుగా ధరావత్ నిమా, ప్రధాన కార్యదర్శిగా బానోతు బాలాజీ, కోశాధికారిగా బానోతు రమేష్, కార్యదర్శిగా ధరావత్ రాజు, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు బానోతు నరసింహలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి మండల టౌన్ అధ్యక్షులు ముసురం రవీందర్, మంచు యాదగిరి, తోట కర్నాకర్, ఉప్పలయ్య, డి.హేమని, బి.హేమని, మల్లేష్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్య, పంతులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే సారి చెల్లించాలి




కోల్‌బెల్ట్, సెప్టెంబర్08, ప్రభాతవార్త
సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే సారి వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోట పలుకుల రమేష్ డిమాండ్ చేశారు. 11వ వేజ్‌బోర్డుకు సంబంధించిన 23 మాసాల ఏరియర్స్‌ను ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఒక్క రోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు భూపాలపల్లి ఏరియాకు చెందిన ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీక్షలను ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరి పి శ్రీనివాస్‌లు పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరి గంగసారపు శ్రీనివాస్, ఎం విజేందర్, నూకల చంద్రమౌళి, ఆసీఫ్‌పాష, తోట రాంచందర్, పెద్దినేని నారాయణ, గోవిందుల తిరుపతి, కృష్ణమూర్తి, ఎండి కరీముల్లా, ఎల్ శంకర్, కోమురయ్య, చేరాలు, రాంబాబు అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లకు రూ.21వేలతో వెండి చెంబుల బహుకరణ



గణపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గణపురం మండలకేంద్రానికి చెందిన కసిరెడ్డి సుజనా, వెంకటరమణా రెడ్డి దంపతుల కుమారుడు కసిరెడ్డి సీతారాం కుమార్, సుస్మిత, కూతురు హిమబిందు, అల్లుడు వంశీధర్ రెడ్డి దంపతులు రూ. 21వేలతో ఐదు వెండి చెంబులను ఆలయానికి బహుకరించారు. ఈసందర్భంగా అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వెండి చెంబులను బహుకరించిన దంపతులకు కోటగుళ్ల పరిరోణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అమరవీరుల మైదానం నుంచి పవిత్ర మట్టిఅమృత వాటికకు సేకరణ



పరకాల,ప్రభాతవార్త:
అమరవీరుల స్మారకార్థం నిర్మిస్తున్న అమృత వాటిక కోసం పరకాల పట్టణంలోని అమరవీరుల మైదానంలో అమరుల రక్తంతో తడిసిన మట్టిని గురువారం బిజెపి నాయకులు సేకరించారు.ప్రధాని మోడి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని అమృత వాటిక కోసం దేశంలో అమర జవాన్ల,సమరయోధుల ఇండ్ల నుంచి మట్టిని సేకరిస్తున్నామని వారు తెలిపారు.నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయ కులు డా.సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ మట్టిని సేకరించేందుకు పరకాల ప్రాంత ప్రజలు బృహత్తర కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సేకరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకులు కాచం గురుప్రసాద్,దేవునూరి మేఘనాథ్,ఆపి జయంతలాల్,కోలనుపాక భద్రయ్య,సిరంగి సంతోష్ కుమార్, కె.విజయ్ కుమార్, ఎన్.రంజిత్, పురుషోత్తం,రమ,గణేష్,ఆకుల రాంబాబు,జి.నర్సింహా,సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనం కోసమే కాంగ్రెస్ నాయకుల అబద్ధపు ప్రచారాలు

నల్లబెల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
పంట నష్ట పరిహారం చెక్కుల విషయంలో రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్న దాతలకు అందించే క్రమంలో వాటిని స్వాగతించాల్సిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రయోజనంకోసమే కావాలని ఎమ్మెల్యే పెద్ది పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీన్ గౌడ్ అన్నారు.ఈ సంధర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో,దేశంలో ఎక్కడా లేని విధంగా పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచి ఆదుకోవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి మన ప్రాంతంలోని మార్చి నెలతో పాటు ఏప్రిల్ నెలలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని నష్ట పరిహారం చెక్కులను ఎమ్మెల్యే పెద్ది చొరవతో తెప్పిస్తే వాటిపై సైతం రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంపీపీ బానోతు సారంగపాణి,పిఎసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు,వైస్ ఎంపీపీ గండె శ్రీలత,శ్రీనివాస్ గుప్త,సర్పంచులు నానబోయిన రాజారాం,మామిండ్ల మోహన్‌రెడ్డి,లూనావత్ వెంకన్న,స్థానిక ఎంపీటీసీ జన్ను జయరావు,క్లస్టర్ ఇంచార్జీలు శివాజీ, మోహన్‌రెడ్డి, నాయకులు చేరాలు, ప్రతాప్‌సింగ్ ,సుభాను,క్రిష్టారెడ్డి,సారయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎంఎస్ కార్యాలయ భవన నిర్మాణంకు భూమి పూజ



కోల్‌బెల్ట్, సెప్టెంబర్08, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియాలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) బ్రాంచి ఆఫీస్ కార్యాలయ భవన నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, రమాదేవి, రేణుకుంట్ల మల్లేష్ వరలక్ష్మి, ఈర్ల సదానందం మల్లిక, బోయిన వెంకటస్వామి సునిత, రంగనాయకుల జనార్ధన్ పద్మ దంపతులు పూజ కార్యక్రమాలు చేపట్టగా బీజేపీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి సత్యపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు వెన్నంపల్లి పాపయ్య, ఎరకల గణపతి, దొంగల రాజేందర్, నాంపల్లి కుమార్, జైపాల్, బిఎంఎస్ నాయకులు వెలబోయిన సుజేందర్, కొండపాక సాంబయ్య, ఆర్ నర్సింగరావు, పాండ్రాల మల్లేష్, గట్ల మల్లారెడ్డి, కడారి శంకర్, ఓరం లక్ష్మణ్, పని రమేష్, ఎండి యూసుఫ్, దామోదర్‌రావు, అల్లం శ్రీనివాస్, సరోత్తంరెడ్డి, తాండ్ర మొగిలి, మారం లక్ష్మన్, రాసకట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు



పరకాల,ప్రభాతవార్త:
పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పరకాల నియోజక వర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మసీదు, చర్చి, ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు.హాజరయిన నాయ కులు, కార్యకర్తలు అభిమాన నేతను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మట్లాడుతూ భగవంతుడి ఆశీ స్సులు,ప్రజల అండదండలతో నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

### శుభాకాంక్షలు తెలిపిన సీఎం

ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రితో పాటు ముఖ్య నాయకులు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పట్టణంలోని మసీదులో బీఆర్ఎస్ మైనార్టీసెలన అధ్యక్షుడు ఎండి బీజాబాని ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను,మార్క రఘుపతిగౌడ్,పసుల రమేష్,జలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట గడ్డను తిరిగి కాంగ్రెస్ కంచుకోటగా మార్చుకుందాం

-కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు
-నియోజకవర్గ నాయకులు మురళీనాయక్

మహబూబాబాద్, ప్రభాతవార్త

మానుకోట గడ్డను తిరిగా కాంగ్రెస్ కంచుకోటగా మార్చుకుందామని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు అనంతారంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటాం అని వారి పూర్తి బాధ్యత మాదే అని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనకు విసిగి కాంగ్రెస్ పార్టీలో



చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏకపక్ష నిర్ణయాలతో ఎమ్మెల్యే అనుచరులకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీదల పార్టీ అని పార్టీలో అందరికి సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, గ్యాస్ సిలిండర్ 550, రైతుకు ఏకకాలంలో రూ.2లక్షల పంటరుణమాఫీ చేస్తామని, నిరుద్యోగభృతి కల్పిస్తామని, విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిస్తామని అన్నారు. మనందరం ఈ కొద్ది సమయంలో పార్టీ గెలుపుకోసం కష్టపడి ఇందిరమ్మ రాజ్యాన్ని తిరిగి తెచ్చుకుందామన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మీ యొక్క దీవెనలు నాకు ఎల్లవేళల ఉండాలని నన్ను రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉమ, వార్డు కౌన్సిలర్‌లు పోతురాజు రాజు, కోడి నాగలక్ష్మీశ్రీనివాస్, జగన్, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, కెకెసి జిల్లా అధ్యక్షుడు సల్వాది దిలీప్, చల్లమల్ల నారాయణ, గార్లపాటి సాయితేజ, పుప్పాల కమలేందర్, భాస్కర్, గార్లపాటి శ్రీనివాస్, కృష్ణ, వీరునాయక్, ఉపేందర్, మురళి, రవినాయక్, వేణు, గోపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

------



## ఘనంగా వరలక్ష్మి వ్రతం

మహబూబాబాద్, సెప్టెంబర్08, ప్రభాతవార్త



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, సీతామహాలక్ష్మి దంపతులు వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహించారు. నియోజకవర్గప్రజలందరుసుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో తుల తూగాలని మనస్ఫూర్తిగా లక్ష్మీదేవిని పూజించినట్లు తెలిపారు. ప్రజలు బాగుంటేనే నియోజకవర్గాలు బాగుంటాయని నియోజకవర్గాలు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కుల తోపాటు మహిళలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అన్నివర్గాలకు సమన్యాయం: ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాలకు సమన్యాయం చేశారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్యాల గ్రామంలో 36మంది యాదవులకు మంజూరైన గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన 20మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రతి పేద కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ వారిని ఆదుకుంటున్నారన్నారు. సిఎం రైతుపక్షపాతి అని నిత్యం రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మోటార్ సైకిళ్లు పంపిణీ చేయాలి



మరిపెడ, సెప్టెంబర్08, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులందరికి మోటారుసైకిళ్లు పంపిణీచేయాలని కోరుతూ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని హైదరాబాద్‌లు శుక్రవారం మండలానికి చెందిన సిఐటియు నేతలు కలిశారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యను అదిష్టానానికి తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వంగూరు రాములు, జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కాగితపు రాంబాబు, బొద్దు వెంకన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి



కురవి, సెప్టెంబర్08, ప్రభాతవార్త

సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని దోర్నకల్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలపార్టీ కార్యాలయంలో బుడమ వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధికెక్కిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అంశాలను పాఠ్యాంశాలలో చేర్చి నాటి పోరాటంలో పాల్గొన్న వారి స్మారక చిహ్నాలను తీర్చిదిద్ది అట్టి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రాముఖ్యతను చాటాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలకార్యదర్శి కరణం రాజన్న, నెల్లూరు నాగేశ్వర్‌రావు, పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, సారయ్య, నర్సింగం, గుర్వయ్య, రవి, కొమరయ్య, ఉప్పలయ్య, నాగరాజు, పిచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



కురవి, సెప్టెంబర్08, ప్రభాతవార్త

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని మండలంలోని సుదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ యునెస్కో సెప్టెంబర్ 8వ తేదీని అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. 1990సంవత్సరాన్ని అంతర్జాతీయ అక్షరాస్యత సంవత్సరంగా, 2003నుండి 2012వరకు అక్షరాస్యత దశాబ్దంగా ప్రకటించిందన్నారు. లైబ్రరి ఫర్ ఆల్, వాయిస్ ఫర్ ఆల్, లెర్నింగ్ ఫర్ ఆల్ అనే అంశాలను దశాబ్ది లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ అక్షరాస్యత దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం వ్యక్తులు, సంఘాలకు అందించడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతారావు, అశ్మత్‌పాషా, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలే చిన్నారులకు పునాది

మరిపెడ, సెప్టెంబర్08, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలు చిన్నపిల్లలకు విద్య, ఆటపాటలు నేర్పించేందుకు పునాదులు అవుతాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. శుక్రవారం హౌసింగ్‌బోర్డు కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఒ శిరీష అధ్యక్షతన పోషణ మాసాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు వివిధ రూపాల్లో వంటకాలు, పౌష్టికాహారం, కూరగాయాలు ప్రదర్శించారు. పిల్లలకు అన్నప్రాసన్న, అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న సమతూల్య ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌష్టికాహారం తోనే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కారంపూడి శ్రీమతి, ఉమారాణి, రజిని, రేణుక, రాంబాయి, ఏ.రేణుక, పద్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

మరిపెడ, సెప్టెంబర్08, ప్రభాతవార్త



మండలకేంద్రంలో బస్‌పాస్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దపోయిన వీరబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్‌డిపో మేనేజర్ విజయకుమార్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మండంలోని గుండెపూడి, బుర్హన్‌పూర్ మీదుగా సూర్యాపేటకు బస్సు నడుపాలన్నారు. ప్రతి నెల విద్యార్థులు బస్‌పాస్‌ల కొరకు మహబూబాబాద్ వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, సూర్యప్రకాష్, సింహాద్రి, అమీర్ పాల్గొన్నారు.

## పెట్టుబడి దారుల నిర్మూలనే పీడిత ప్రజలకు విముక్తి

బయ్యారం, సెప్టెంబర్08, ప్రభాతవార్త



సామ్రాజ్యవాద పెట్టుబడిదారి వ్యవస్థను కూలదోయడం ద్వారానే పీడిత ప్రజల విముక్తి సాధ్యమవుతుందని న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఇక్కడ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతూ.. ప్రపంచంలో వెనుకబడిన దేశాల అధినేతలను నయానా భయానా ప్రసన్నం చేసుకున్న సామ్రాజ్యవాద శక్తులు ఆయా దేశాల్లోని ప్రజల జీవితాలను చిన్నభిన్నాం చేస్తూ వారిని నిలువుదోపిడి చేస్తున్నాయని అన్నారు. దేశంలోని బడా బూర్జువా, భూస్వామ్య శక్తులు ప్రపంచ పెట్టుబడిదారులతో కుమ్మక్కయ్యారని కార్మిక,కర్షక ఐక్యతతో వీరిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు బూర్క వెంకటయ్య, నర్సక్క, కృష్ణవేణి, వీరభద్రం, మధు, రాకేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త8:

పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద ఉన్న పెన్షనర్స్ భవనంలోఎమ్మెల్యే హరిప్రియకు రిటైడ్ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం రిటైడ్ ఉద్యోగులకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. తమకు మీట్ హాల్ లేకకు తీవ్రఇబ్బందులుపడుతున్నట్లు తమకు అవసరమైన మీట్ హాల్ భవననిర్మాణానికి నిధులు మంజూరి చేయించేందుకు ప్రభుత్వంతో మాట్లాడు తానని హమీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు స్వామినాథ్, ముత్తయ్య, సత్యనారయణ, రాంమూర్తి,రాములు, పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ,యూనియన్ నాయకులు పసుల స్వరూప, లక్ష్మినరసమ్మ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ కు సెప్టెంబర్ 11వ తేదీ నుండి సమ్మె చేస్తున్నట్లు నోటీస్ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని కనీసం వీరికి వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ చట్టబద్ధ సౌకర్యాలేవి ప్రభుత్వం కల్పించడం లేదని తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. కాని తెలంగాణ రా ష్ట్రంలో మాత్రం అంగన్వాడీలతో పెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. మిగతా కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నట్లుగా అంగన్వాడీలను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 25న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అతి తక్కువ రిటర్మెంట్స్ బెనిఫిట్స్ నిర్ణయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నట్టు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శైలజ, సుకన్య, మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**ఇనుగుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



అభివృద్ధి ఆకర్షితులమై వివిద పార్టీలకు రాజీనామ చేసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఇనుగుర్తి మండలానికి చెందిన సుమారు 50మంది చేరినట్లు ఇనుగుర్తి గ్రామపార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య తెలిపారు. కాగ పార్టీలో చేరుతున్న వారిని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సిఎం అమలు చేస్తున్న సంక్షేమపథకాలే నేడు పార్టీకతీతంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరుతున్న ప్రతినాయకుల్ని పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటీసి పింగిలి రజిత, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**తొర్రూరు రూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమంగ్యా తండాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ జాటోత్ శారధరమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఎంపిడివో సింగారపు కుమార్‌తో కలసి క్రీడావస్తువులు, ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అన్నివిదాలుగా అభివృద్ధి జరిగి నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాఠశాల ప్రహరిగోడకు రూ.5లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ యుగందర్, పిఎసిఎస్ డైరెక్టర్ జాటోతు టికునాయక్, నాయకులు బత్తుల యాకయ్య, కార్యదర్శి నీరజ, తుకారం, లచ్చిరాం, పాఠశాల హెచ్‌ఎం మాలతి, అంగన్వాడీ టీచర్లు శాంతి, సుజాత, స్థానికులు కిషన్, నారాయణ, బుండ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిసభకు యూత్ నాయకులు

**పెద్దవంగర, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గంలో జరిగే నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి మండలకేంద్రంలో నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు బీసు హరికృష్ణ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరవుతున్నట్లు పెర్కొన్నారు. సభకు వెళ్లిన వారిలో అన్నపురం వినోద్, ఆవుల మహేష్, శ్రీనాథ్, లక్ష్మణ్, నరేష్, సంతోష్, రవి, సోమన్న, లాల్‌సింగ్, సుధాకర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియూ) జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేందర్ అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికులుగా విధులు నిరవ్వహిస్తూ కార్మికుల సమస్యలపై స్పందిస్తున్న నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు అంకితభావంతో కార్మికలు సమస్యల పరిషా ్కరం కొరకు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అద్యక్షుడిగా నియమించడానికి సహకరించిన సంఘం జిలా ్ల బాధ్యులకు కార్మికులకు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఝాన్సీ రెడ్డిని విమర్శించడం సరికాదు

**తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

గత 30 సంవత్సరాలుగా తొర్రూరు ప్రాంతంలో సేవలందిస్తున్న సేవకురాలు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీజ్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో విలేకురులతో మాట్లాడుతూ ఏ రాజకీయం లేకుండానే 30 సంవత్సరాల క్రితం డివిజన్ కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిని నిర్మించి ప్రభుత్వానికి అప్పగించిదని చెర్లపాలెం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్‌లకు 2 ఎకరాల భూమి గ్రామ పంచాయతీ నిర్మాణానికి స్థలం ఇచ్చిందని అదేవిధంగా ఎంజిఎమ్ ఆస్పత్రి అభివృద్ధికి కోటి రూపాయిలు విరాళంగా ఇచ్చిందని తెలిపారు. ఆమె చేస్తున్న సేవల గురించి బిఆర్ఎస్ నాయకులు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానికురాలు ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## ఆగమ శాస్త్రాల ప్రకారం విగ్రహాల ప్రతిష్టాపన

**తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

వల్మిడి రామాలయంలో వేదోక్తంగా ఆగమ శాస్త్రాల ప్రకారం విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంపై ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాజకీయం చేయడం సరికాదని తొర్రూరు పిఎసిఎస్ చేర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వల్మిడి రామాలయ అభివృద్ధి కోసం రూ. 60 కోట్ల నిధులతో భద్రాచలం రామాలయానికి దీటుగా వల్మిడి రామలయ గుడి నిర్మాణం చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై మాట్లాడే అర్హత ఝాన్సీ రెడ్డికి లేదని అన్నారు. క్రేన్ సహాయంతో ధ్వజస్థంబం నిలబెట్టె క్రమంలో తాడు తెగి క్రిందపడడం అరిష్టమని అనడం సరికాదని ప్రతిష్టాపన జరగని ధ్వజస్థంబం విరిగితే అది అరిష్టమని మూడనమ్మాకాల విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముందుగా ఆగమ శాస్త్రాల గురించి తెలుసుకొని విమర్శలు చేయడం మంచిదని హితవు పలికారు. నాణ్యత లేని పనులు ఎంటో తెలుపాలని అన్నారు. గుడుల మీద రాజకీయాలు మానుకొని రాజకీయాల మీద విమర్శలు చేయాలని అన్నారు. 70 ఎకరాల స్థలంలో అనాథ ఆశ్రమాన్ని నిర్మిస్తానని అదేవిధంగా పాలకుర్తి దేవస్థానానికి 30 గదులు నిర్మించి ఇస్తానని ప్రకటనలు చేయడమే తప్ప ఇంత వరకు నిర్మించింది లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి జలీల్, రమేష్, శ్రీనివాస్, సర్పంచ్ హపావత్ సురేష్, మంగళపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

**నెల్లికుదురు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



ఎన్నికల ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా నూతన ఓటర్ల నమోదుకై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓటు నమోదు, ఓటు హక్కుపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ....అక్టోబర్ 1,2023 వరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కుతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చునని, ఎన్నికల్లో పోటీ చేయడానికి ఓటు ఎంతో విలువైందని, తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు కందికొండ బాబు, పెద్దూరి వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్, సుధాకర్, సతీష్, అనీల్ కుమార్, మహేందర్, ప్రదీఫ్ కుమార్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు తగ్గించాలి


**నెల్లికుదురు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



ఇటీవల పెంచిన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ముందు ధర్నా నిర్వహించి, స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ మాట్లాడుతూ....కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రోజురోజుకు ధరలు పెంచుతూ ప్రజలపై ఆర్ధిక భారాన్ని మోపుతున్నాయని, దీనితో సామాన్యులకు బతుకు బారంగా మారిందన్నారు. కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు బడ్జెట్‌లో నిదులు తగ్గిస్తూ, సంక్షేమపథకాల్లో కోత విదిస్తుందని గృహలక్ష్మి, దళితబంధు, మూడెకరాలు భూమి, డబుల్‌బెడ్ ఇండ్లు పేదలందరికి దక్కాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు, బొల్లం ఎల్లయ్య, ఎండి దస్తగిరి, వెంకన్న, తోట యాకయ్య, గణపురం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు అశీస్సులు అందచేత

**నెల్లికుదురు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని మేచ రాజుపెల్లి గ్రామానికి చెందిన పడకంటి యాకాంబ్రాచారీ కూమార్తె వివాహా వేడుక మేచరాజుపెల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించగా, వివాహా మహోత్సవ కార్యక్రమానికి ఎంపిపి దంపతులు ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు పాల్గొని అశీస్సులు అందచేయడంతోపాటు రూ.5వేలు కానుకగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతన దంపతులు కళకాలం తోడునీడగా, ఒకరిఒకరై పిల్లి, పాపలతో సుఖసంతోషాలతో కూడిన జీవితం సాగించాలని దీవించినట్లు తెలిపారు.




# బిజెపిని ఆదరిస్తేనే మీ బ్రతుకులు బాగుపడతాయి

**గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

ఈ ఎన్నికల్లో బిజెపిని ఆదరిస్తేనే పేదల బ్రతుకులు బాగుపడతాయని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్ నాయక్ అన్నారు. మహబూబాబాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన 'పల్లెపల్లెకు బిజెపి-ఇంటింటికి హుసన్‌నాయక్ ప్రజా ఆశీర్వదయాత్ర'లో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని సీతానాగారం, వెంగంపేట, కోబల్‌తండా గ్రామపంచాయతిల పరిధిలోని గ్రామాలు, తండాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. పంటచేల వద్ద పనుల్లో ఉన్న వారిని కూడా ఆయన కలిసారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే నాయకుడినే ఎన్నికోవాలని, గెలిచినా ఓడినా ప్రజల మద్యనే ఉండి తాను సేవలందిస్తానన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు, వారు ఎదర్కొంటున్న కష్టాల గురించి తెలుసుకుంటానన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం నిధులిస్తున్నప్పటికీ ఇక్కడ ఆయన పేరు చెప్పకుడా బిఆర్ఎస్ పార్టీ తమ పథకాల పేరుతో నిధులును ఉపయోగించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనను ప్రజలు తరిమి కొట్టాలన్నారు. గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాలను ఓటు బ్యాంకు మాత్రంగానే చూస్తున్న బిఆర్ఎస్ వారి



సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఈ సందర్భంగా సీతానాగారం గ్రామంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను హుసేన్‌నాయక్ సందర్శించి అక్కడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పాదయాత్రలో పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్‌తో పాటు జిల్లా, మండల నాయకులు చెల్పూరి వెంకన్న, మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు, రాసమల్ల వెంకటేశ్వర్లు, చెల్పూరి రాజు, శ్రీశైలం, బానోతు శ్రీనివాస్, చీకటి కిరణ్, మేర్గు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.20వేలు విరాళం



**గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ రూ.20వేలు విరాళంగా అందజేసారు. ఈమేరకు శుక్రవారం ఆ పాఠశాలకు వెళ్లిన సతీష్‌గౌడ్ హెచ్‌ఎంకు చెక్కును అందజేసారు. పాఠశాలలో విద్యావలంటీర్లను నియమించి తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో వారి వేతనాల చెల్లింపుకు, పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని హెచ్‌ఎం కోరిన నేపథ్యంలో ఈ ఆర్థికసాయం అందజేసినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా పాఠశాలకు తన వంతు సాయమందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ సమ్మెట శ్రీనుతో పాటు పలువురు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువజన పోరాటాల్లో పివైఎల్ కీలక పాత్ర



**గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్ర యువజన పోరాటాల్లో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ముఖ్య పాత్ర పోషిస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవిలు అన్నారు. మండలంలోని గోవిందాపురం గ్రామంలో మహబూబాబాద్ డివిజన్ పివైఎల్ ప్రథమ మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బగా వీరు పివైఎల్ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ భవిశ్యత్తు ఉద్యమ కర్తవ్యాలను గత పోరాటాలను సమీక్షించుకొని ముందుకు సాగాలన్నారు. ఈనెల 17న కేసముద్రంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. సామాజిక రుగ్మతలపై యువత పోరాడాలన్నారు. పాలకుల అవినీతి అక్రమాలు నిలదీయడంలో పివైఎల్ ముందుండాలన్నారు. ఈ మహాసభలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సూర్యం, పివైఎల్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, కోట భిక్షం పాల్గొన్నారు.

## గూడూరు గుడిలో ఘనంగా ఉట్ల పండుగ

**గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



గోకులాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే వేడుక నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక యాదవసంఘం ఆద్వర్యంలో పాల్గొన్న యాదవ యువకులు ఉట్టికొట్టేందుకు పోటీ పడ్డారు. జారుడు స్థంభానికి పైన ఉట్టి కట్టగా అతి కష్టం మీద స్థంభం ఎక్కి ఉట్టి కొట్టారు. గ్రీసు పూసిన స్థంభం చుట్టు ఉన్నవారు నీళ్లు కొడుతుండగా యాదవ యువకులు పోటీ పడి మరీ స్థంభం ఎక్కారు. ఈవేడుక అక్కడికి తరలివచ్చిన వారందరికి కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు నూకల సురేందర్, కసరబోయిన కొమ్మురయ్య, నూకల అశోక్, తోటకూరి శ్రీను, నిమ్మల యాదయ్య, నూకల శ్రీను, శ్రీశైలం, అశోక్, అయిలయ్య, సంతోష్, ఆలయ కమిటి ప్రతినిధి మేర్గు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంపై అవగాహన



**గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం మండల అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంపై అవగాహన కలిగించినట్లు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్లు పోషించాల్సిన పాత్ర గురించి, స్కీం ఉద్దేశ్యాల గురించి క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం అమలు చేసేందుకు రాష్ట్రంలోని పది మండలాలు ఎంపిక చేయగా అందులో గూడూరు ప్రాజెక్టు పరిధిలోని గంగారం మండలం కూడా ఎంపిక చేసారని తెలిపారు. నీతి అయోగ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమ అమలు కొరకు 39 అంశాల గురించి మార్గదర్శకాలు ఇచ్చారని, వీటిని అమలు చేయడంలో విజయం సాధిస్తే జాతీయ స్థాయిలో ప్రాజెక్టుకు గుర్తింపు వస్తుందన్నారు. అభివృద్ధికి అవసరమైన నిధులు కూడా విడుదలవుతాయన్నారు. దీనిపై మండలంలోని 25 అంగన్‌వాడీకేంద్రాల టీచర్లకు, సూపర్‌వైజర్లకు ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. న్యూట్రేషన్ నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన సూచనల ప్రకారం ప్రగతిని సాధించాలని తెలపడం జరిగిందన్నారు.

## మావోలు సంచరిస్తున్నారన్న సమాచారంతో ముమ్మరంగా తనిఖీలు



**కొత్తగూడ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శుక్రవారం సంత జరుగుతుందని మావోయిస్టులు వాళ్లకు కావల్సిన సరుకులు కొనుక్కొని వెళుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై నగేష్ ఆద్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ములుగు జిల్లా లో మావోయిస్టుల కరపత్రాలు కలకలం లేపడంతో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటిలిజెన్స్ ఆదేశాలమేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని మహబూబాబాద్, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో సరిహద్దు ప్రాంతం కొత్తగూడ, గంగారం మండలాలు ఏజెన్సీ ప్రాంతాలు కావడంతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన కొత్తగూడ ఎస్సై నగేష్ ఇటీవల మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు గుంజేడు అటవి ప్రాంతంలో ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని ఎలాంటి అనుమానస్పద వ్యక్తులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## మండలానికి 33కోట్లు మంజూరు పట్ల హర్షం



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

కేసముద్రం మండలానికి ఐడిడిప నిధుల రూ.33కోట్లు మంజూరు అవడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కేసముద్రం విలేజ్‌లో సిఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం జెడ్పీటిసి రావుల శ్రీనాధ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కోట్ల రూపాయాలు వెచ్చించడం సంతోషకరం అన్నారు. ఈ నిదులు రావడానికి మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఎంతగానో కృషిచేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషిచేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మూడవసారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు సట్ల శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకన్న, తుంప్లి వెంకన్న, తోట శ్రీనివాస్, తోట నాగయ్య, జావేద్, జగదీష్, అనిల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై యువత అవగాహన కలిగి ఉండాలి

### ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటుహక్కు
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటుహక్కు అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జనగామ పట్టణంలోని శామీర్‌పేట రోడ్డులోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో శుక్రవారం ఓటరు నమోదు, ఓటుహక్కు ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఓటరు లిస్టులో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సోషల్‌మీడియా పాటల రూపంలో ప్రత్యేక వాహనాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలతో కలెక్టర్ ఓటరు అవగాహనపై చిట్‌చాట్ చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, జనగామ ఆర్డీవో మురళీకృష్ణ,సాధిక్ ఫౌండేషన్ సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, ఏఈఆర్వో శేఖర్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

## తన అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ పరిశీలించాలి

### హైకోర్టు అడ్వకేట్ జల్లి సిద్దయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ సాధనలో న్యాయవాదులు ఎంతో కృషి చేశారని హైకోర్టు అడ్వకేట్, మాజీ జడ్పీటీసీ, జనగామ బీఆర్ఎస్ టికెట్ ఆశావహులు జల్లి సిద్దయ్య అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట గ్రామ పరిధిలో గల రమాదేవి ఫంక్షన్‌హాల్‌లో జనగామ నియోజకవర్గంలో గల అడ్వకేట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జల్లి సిద్దయ్య మాట్లాడుతూ తెలంగాణ సాధనలో న్యాయవాదులు ఎంతో కృషి చేశారని, 1969లో తాను తెలంగాణ ఉద్యమంలో పనిచేశామని, పీడీఎస్‌యు, జనతా పార్టీ, టీడీపీలో పనిచేశానని, తెలంగాణ ఉద్యమం రాకముందు కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పార్టీ ఆవిర్భావం దినోత్సవం నుంచి పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశానని, అదేవిధంగా మద్దూరు జడ్పీటీసీగా సేవలందించానని, తనకు పాలకుర్తి సీటు కేసీఆర్ పిలిచి ఇవ్వడంతో లోకల్ అభ్యర్థి దుగ్యాల శ్రీనివాసరావు రావడంతో తనకు మరో అవకాశం ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారికి న్యాయం జరిగే విధంగా కేసీఆర్ గుర్తింపు ఇచ్చారని, జనగామ నియోజకవర్గంలో ఉన్న ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని లోకల్ వారికి సీట్లు కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ టికెట్‌లలో బీసీలకు సరైన సీట్లు కేటాయించలేదని, జనగామ సీటు కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే తన అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ పరిశీలించాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశంలో జనగామ బ్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నిమ్మ రామ్మోహన్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ చిలువేరు సుదీరంజన్, సీనియర్ అడ్వకేట్ హరిశ్చంద్ర ప్రసాద్‌తోపాటు నియోజకవర్గంలోని అడ్వకేట్లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు..

### అధికారుల తీరుపై మండిపాటు... చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** ప్రజా సమస్యలపై అధికారుల తీరుతెన్నుతో ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందరింలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ భగీరథ త్రాగునీటి లైన్‌ల కోసమని సీసీరోడ్లను తవ్వించి గుంతలమయం చేశారని, దాన్ని పునరుద్ధరించకుండా ప్రజల సౌకర్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే సంబంధిత ఏఈపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు తెగిపోగా వెంటనే మరమ్మతులు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కాటారం సబ్ డివిజన్‌లో విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈఆర్ఓ కార్యాలయం మంజూరైన కానీ దాని ప్రారంభించడంలో అధికారుల అలసత్వం ఏంటని సభ్యులు నిలదిశారు. వెంటనే కాటారం మండలకేంద్రంలో ఈఆర్ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కాటారం సబ్ డివిజన్ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పలు సమస్యలపై మండల సభలో తీర్మాణింపజేశారు. ఈసమావేశంలో ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తహశీల్దార్ ఎం.నాగరాజు, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ, పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్, సిడిపిఓ ఆర్.రాధిక, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మంచినీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా మరమ్మతులు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:**

మంచినీటి పైప్‌లైన్లు లీకేజీలు తక్షణం మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుంచి తడి పొడి చెత్త సేకరణ, పంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం, ఉపాధిహామీ పథకం పనులు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై పంచాయతీరాజ్ , వైద్య, మిషన్ భగీరథ, స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లీకేజీలు వల్ల మురుగునీరు చేరి మంచినీరు కలుషితమవుతున్నాయని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను 10 రోజులకొకసారి తప్పనిసరిగా పరిశుభ్రం చేయాలని అన్నారు. జిల్లాలో 286 పంచాయతీలకు భవనాలు మంజూరు చేశామని, వాటిలో 31 చోట్ల పనులు ప్రారంభించలేదని, అసంతృప్తి వ్యక్తం చేశారు.

## మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం

### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడాన్ని అలవాటుగా పెట్టుకోవాలన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. మొక్కల వలన వాతావరణంలో కలిగే మార్పులను క్రమబద్దీకరిస్తుందని తెలిపారు. వాతావరణ మార్పులతో వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందని దీన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాధ్యతలను విస్మరిస్తే భావితరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రమాదేవి, సూర్యనారాయణ, రామారావు, అప్పారావు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఎర్త్‌క్లబ్ ప్రతినిధులు లీలాలక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలోని క్యాజువాలిటి, పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటి, జనరల్ వార్డు, ఆసుపత్రి పరిసరాలను నిశితంగా పరిశీలించి ఎన్ని కేసులు వచ్చినని, ఎన్ని కేసులు డిశా ్చర్జ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులు ఎప్పుడు అడ్మిట్ అయింది, డాక్టర్లు పరీక్షిస్తున్నది, సేవలు అందిస్తున్నది, భోజనం ఇస్తున్నది వివరాలను అడిగి తెలుసుకున్నారు. లక్షణాలు ఉన్నవారికి డెంగ్యూ పరీక్షలు చేయించాలని, డ్యూటీ డాక్టర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీశ్వర్, డా. ప్రవీణ్, డా. శ్రీపాల్, డా. సతీష్, డా. సుధీర్, డా. రఘు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పు కృష్ణ చైతన్య

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడిఓస్ కాలనీలోని క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా అభివృద్ధిపై చెరిగిపోని ముద్ర వేసుకున్నారని, ఖమ్మంకు నిధుల వరద పారిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మంత్రి అజయ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నగర ప్రధా కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.